

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 29-06-2026 | సంపుటి - 29 | సంచిక -37 | రూ : 4 | పేజీలు: 8

## బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి




- మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్రం
- 2900 ఎకరాల భూమి అప్పగింత
- 12 లక్షల చెట్లు నరికివేత
- 2028లో మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి
- వికారాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వికారాబాద్ : బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసి మూసీకి ఉరేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2900 ఎకరాల భూమి అప్పగించిందని తెలిపారు. దీని కోసం 12లక్షల చెట్లు నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, సర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేటీఆర్, మెతుకు ఆనంద్ ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాయి 2లో



## ఒట్టేసి చెబుతున్నా.. మూసీ ప్రక్షాళన తథ్యం

2లో

- తెలంగాణ కోసం ఎవరేమిచేశారో శాసనసభలో మాట్లాడదాం
- మూడు పార్టీల పాలనపై రచ్చబండలో చర్చ పెట్టండి
- ఏం త్యాగాలు చేశారని భారాసను ప్రజలు కోరుకుంటున్నారు
- నల్గొండ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు
- రూ.13,006 కోట్లతో 6,092 కి.మీ. హ్యామ్ రోడ్ల పనులకు భూమి పూజ

## పేలుడు, కాల్పులతో దద్దరిల్లిన కరాచీ ఆరుగురు ఉగ్రవాదుల హతం

- కరాచీలోని సింధ్ రేంజర్ల స్థావరం పై భీకర ఉగ్రదాడి
- ఉగ్రదాడిలో నలుగురు సైనికుల మృతి
- పేలుడు పదార్థాల వాహనంతో దాడికి పాల్పడిన ఉగ్రవాదులు




## అనంత్ అంబానీ భారీ విరాళం టీటీడీకి రూ. 27.5 కోట్లు



- తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న అనంత్ అంబానీ
- టీటీడీకి రూ.27.5 కోట్లతో 25 ఎలక్ట్రిక్ బస్సులు విరాళంగా ప్రకటన
- బస్సుల నిర్వహణ, డ్రైవర్ల జీతాలు కూడా తామే భరిస్తామని వెల్లడి

తిరుమల: ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ నేడు తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన టీటీడీకి భారీ విరాళం ప్రకటించారు. తిరుమల తరువాయి 2లో



## దేశంలో దోబూచులాడుతున్న నైరుతి రుతుపవనాలు

- స్తంభించిన నైరుతి రుతుపవనాలు.. దేశంలో వర్షా భావ పరిస్థితులు
- జూన్ 28 నాటికి దేశవ్యాప్తంగా 45 శాతం వర్షపాత లోటు నమోదు
- ఖరీఫ్ సాగుపై తీవ్ర ప్రభావం.. రైతాంగంలో పెరుగుతున్న ఆందోళన
- తెలంగాణలో 32 శాతం లోటు.. ఏపీలో సాధారణ వర్షపాతం
- ఎల్‌నినో ప్రభావంతోనే రుతుపవనాలు బలహీనపడ్డాయని నిపుణుల అంచనా

2లో

## ఘోర హెలికాప్టర్ ప్రమాదం 14 మంది ప్రాణాలు బలి





## పోలియో రహిత తెలంగాణే లక్ష్యం..

- చిన్నారులకు పోలియో చుక్కలు తప్పక వేయించాలి
- హైదరాబాద్ బోరబండలోని పీహెచ్‌సీలో పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యారోగ్య మంత్రి
- దామోదర రాజనర్సింహ

హైదరాబాద్: పోలియో రహిత సమాజమే మన ముందున్న లక్ష్యం అని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అన్నారు. ఆదివారం రాష్ట్రస్థాయి పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హైదరాబాద్ బోరబండలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ నవీన్ యాదవ్‌తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 41లక్షల మంది చిన్నారులకు 22వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు, 900 ట్రాన్సిట్ పాయింట్‌లలో పోలియో చుక్కలు వేయనున్నట్లు వెల్లడించారు. ఈ పోలియో కార్యక్రమంలో 52 లక్షలకు పైగా తరువాయి 2లో

## సీషెల్స్ అరుదైన గౌరవం మోదీకి ప్రతిష్టాత్మక అవార్డు

- 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్' అవార్డుతో సత్కారం
- పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి గుర్తింపుగా ఈ గౌరవం
- సెషెల్స్‌కు 'మేడ్ ఇన్ ఇండియా' గస్తీ నౌక, వాహనాలు అందజేత
- మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ప్రధాని



ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది. ప్రస్తుతం ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో తరువాయి 2లో

# ఒట్టేసి చెబుతున్నా.. మూసీ ప్రక్షాళన తథ్యం

నల్గొండ: ''ఎన్ని ఆటంకాలు ఎదురైనా దేశానికి తలమానికంగా మూసీని ప్రక్షాళన చేస్తాం. కాలుష్యం నుంచి నల్గొండ బిడ్డలకు విముక్తి కలిగిస్తాం. ఒట్టేసి చెబుతున్నా. మూసీ ప్రక్షాళన తథ్యం'' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్లతో 6,092 కిలోమీటర్ల మేర నిర్మించనున్న 441 హ్యామ్ రోడ్ల పనులకు సీఎం ఆదివారం నల్గొండ జిల్లా కనగల్‌లో భూమి పూజ చేశారు. పైలాన్‌ను ఆవిష్కరించారు. నల్గొండ కార్పొరేషన్‌లో రూ.83 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకం పనులకూ శంకుస్థాపన చేశారు. తర్వాత నాగార్జున డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ''బావబామ్మరిది కలిసి తిరుగుతున్నారు. భారాస ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అంటున్నారు. పరీక్ష పేపర్లు అమ్ముకొని రూ.వేల కోట్లు సంపాదించుకున్నందుకు రావాలా? కాళేశ్వరం పేరు మీద రూ.లక్ష కోట్లు కొల్లగొట్టినందుకా? పేదోళ్లకు రేషన్‌కార్డులు అడిగితే స్టేషన్‌లో పెట్టి కొట్టించినందుకా? మీరెందుకు అధికారంలోకి రావాలి. రచ్చబండలో చర్చ పెట్టండి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నిస్తున్నారు. రెండున్నరేళ్లలో ఏమి తెచ్చారని అడుగుతున్నారు. ఎప్పుడడిగినా ప్రత్యేక శాసనసభ, మండలి సమావేశాలు ఏర్పాటు చేస్తాం. పదేళ్ల భారాస, రెండున్నరేళ్ల కాంగ్రెస్, కేంద్రంలో పన్నెండేళ్ల భాజపా పాలనపై చర్చిద్దాం. అక్కడే తేలుస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చెప్పుకోకపోవడం వల్ల ఊరూరా తిరిగి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. సింగరేణిలో టెండర్ కాలేదు.. కొల్లగొట్టారంటున్నారు. గురుకులాల్లో రూ.685 కోట్ల టెండర్లలో రూ.3వేల కోట్లు అక్రమాలు జరిగాయని చెప్పారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా, ఎన్ని నాటకాలు చేసిన తెలంగాణ సమాజం నమ్మదు. రాష్ట్రంలో ప్రజాపాలన వచ్చింది. ప్రజలు సంక్షేమ పథకాలను అనుభవిస్తున్నారు.



ఈ తెలంగాణ సమాజం మీ కుటుంబాన్ని శాశ్వతంగా బహిష్కరించింది. 2034 వరకు రాష్ట్రంలో మూడు రంగుల జెండా ఎగురుతుంది.

**ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తాం**

ఎస్ఎల్‌బీసీ పనులను 34 కిలోమీటర్ల మేర పూర్తి చేసి భారాస ప్రభుత్వానికి 10 కిలోమీటర్ల పనులు అప్పగిస్తే పదేళ్లు అలానే ఉంచారు. వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్‌బీసీని పూర్తి చేసి 3.60 లక్షల ఎకరాల్లో నల్గొండ జిల్లాకు సాగు, తాగునీరు అందిస్తాం. డిండి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. నా పాదయాత్ర సమయంలో మూసీ ఇబ్బందులను ప్రజలు వివరించారు. ఆ కాలుష్యంతో ఇబ్రహీంపట్నం, భువనగిరి, మునుగోడు ప్రాంతాలు ఎంతో దారుణంగా ఉన్నాయి. అందుకే మూసీ ప్రక్షాళనకు కంకణం కట్టుకున్నాం. 30 నెలల్లో 70వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వం ఈ దేశంలో ఎక్కడైనా ఉందా అని సవాల్ విసురుతున్నా. శాఖల వారీగా లెక్కలు చెబుతా. శాసనసభకు రండి. నిరుద్యోగుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాం. ప్రజా పాలన ఎందుకు పోవాలి. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత కరెంట్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రూ.21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినందుకు, రూ.27వేల కోట్ల రైతు భరోసా ఇచ్చినందుకు ప్రజా పాలన పోవాలా? స్కిల్స్ యూనివర్సిటీ తెచ్చినందుకు పోవాలా? కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకపోయిన ఒక్క సంవత్సరంలో రికార్డు స్థాయిలో ధాన్యాన్ని ఉత్పత్తి చేసి దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టాం. భారాస పాలనలో ప్రభుత్వ బడికి, ఆసుపత్రికి పోవాలంటే ప్రజలు భయపడేవారు. ఇప్పుడు అదే పాఠశాలల్లో నర్సరీ నుంచి 12 వరకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నాం. తెలంగాణ గురుకులాలు వందల మంది అంబేడ్కర్‌లను తయారు చేయాలనే టమొక్కవొని ధైర్యంతో ముందుకు పోతున్నాం. ఆరుట్ల పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్లాక నాకు సంపూర్ణ విశ్వాసం వచ్చింది. మా ప్రభుత్వ ఉపాధ్యాయులు మేం గర్వంతో తలెత్తుకునే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నారు.

## అనంత్ అంబానీ భారీ విరాళం..
# టీటీడీకి రూ. 27.5 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

ఘాట్ రోడ్లలో పర్యావరణ పరిరక్షణకు దోహదపడేలా రూ.27.5 కోట్ల వ్యయంతో 25 ఎలక్ట్రిక్ బస్సులను విరాళంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున ఆలయానికి చేరుకున్న అనంత్ అంబానీ, శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులతో సమావేశమైన అనంత్ అంబానీ, తిరుమలలో జరుగుతున్న సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలోనే ఆయన భారీ విరాళంపై ప్రకటన చేశారు. కేవలం ఎలక్ట్రిక్ బస్సులను అందించడమే కాకుండా వాటి నిర్వహణకు అవసరమైన ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కూడా నిధులు సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఈ బస్సులను నడిపే డ్రైవర్ల జీతభత్యాలను సైతం పూర్తిగా రిలయన్స్ సంస్థే భరిస్తుందని స్పష్టం చేశారు. అనంత్ అంబానీ తీసుకున్న ఈ నిర్ణయంపై టీటీడీ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. మరోవైపు వారాంతం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 24 నుంచి 26 గంటల సమయం పడుతోంది. ఈ రద్దీని దృష్టిలో ఉంచుకుని, సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇచ్చేందుకు సోమవారం నాటి వీఐపీ బ్రేక్ దర్శనాలతో పాటు శ్రీవాణి దర్శనాలను కూడా రద్దు చేస్తున్నట్లు టీటీడీ ప్రకటించింది.

# దేశంలో దోబూచులాడుతున్న నైరుతి రుతుపవనాలు

నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించినప్పటికీ, పూర్తి స్థాయిలో వర్షపాతం నమోదు కావడంలేదు. కొన్నిరోజులు చురుగ్గా ఉంటే, మరికొన్ని రోజులు నిలిచిపోయే పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు పూర్తిగా స్తంభించిపోయాయి. దీంతో దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్ 28 నాటికి దేశంలో 45 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఇది ఖరీఫ్ సాగుపై తీవ్ర ఆందోళనకు కారణమవుతోంది. జలాశయాల్లో నీటి మట్టాలు పడిపోవడం, వేడి కారణంగా విద్యుత్ వినియోగం పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. జూన్ 4 నుంచి 28 వరకు దేశవ్యాప్తంగా సాధారణంగా 141.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 77.1 మిల్లీమీటర్ల వర్షం మాత్రమే కురిసింది. వారం క్రితం 40 శాతంగా ఉన్న లోటు ఇప్పుడు 45 శాతానికి చేరడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఉపగ్రహ చిత్రాల ప్రకారం, మధ్య, పశ్చిమ, వాయవ్య భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఆకాశం మేఘరహితంగా ఉంది. కేవలం ఈశాన్య రాష్ట్రాలు, ద్వీపకల్పంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా గుజరాత్‌లో 86 శాతం, మహారాష్ట్రలో 60 శాతం వర్షపాత లోటుతో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. మధ్యప్రదేశ్ (42 శాతం), ఉత్తరప్రదేశ్ (59 శాతం), బీహార్ (52 శాతం), ఒడిశా (53 శాతం), కర్ణాటక (47 శాతం) రాష్ట్రాల్లోనూ తీవ్ర వర్షాభావం నెలకొంది. తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే, తెలంగాణలో 32 శాతం లోటు నమోదు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మెరుగ్గా ఉండి సాధారణ వర్షపాతం నమోదైనట్టు నివేదికలు చెబుతున్నాయి. వాతావరణ నిపుణుల ప్రకారం, ఇది 'బ్రేక్‌లైక్ ఫేజ్' అని, తేమతో కూడిన గాలులు బంగాళాఖాతం, ఈశాన్య రాష్ట్రాలకే పరిమితమై దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించడం లేదని చెబుతున్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలు బలహీనంగా ఉంటాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) ముందుగానే అంచనా వేసింది. రాబోయే రోజుల్లో రుతుపవనాలు పుంజుకోవడం ఖరీఫ్ పంటలకు అత్యంత కీలకం. దేశంలోని మెజారిటీ ప్రాంతాలు రుతుపవనాల క్రియాశీలత కోసం ఆశగా ఎదురుచూస్తున్నాయి.

## పేలుడు, కాల్పులతో దద్దరిల్లిన కరాచీ..
# ఆరుగురు ఉగ్రవాదుల హతం

పాకిస్థాన్‌లోని అతిపెద్ద నగరమైన కరాచీలో శనివారం భీకర ఉగ్రదాడి జరిగింది. నగరంలోని సింధ్ రేంజర్ల స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడి, కాల్పుల ఘటనలో నలుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. భద్రతా బలగాలు జరిపిన ఎదురుకాల్పుల్లో ఆరుగురు ఉగ్రవాదులు హతమవగా, మరొకరిని సజీవంగా పట్టుకున్నారు. కరాచీలోని గులిస్తాన్‌ఎజౌహర్ ప్రాంతంలో ఉన్న సింధ్ రేంజర్ల ప్రధాన కార్యాలయంపైకి ఉగ్రవాదులు పేలుడు పదార్థాలతో నిండిన వాహనంతో దూసుకొచ్చారు. స్థావరాన్ని ఢీకొట్టి వాహనాన్ని పేల్చివేసిన వెంటనే, మిగిలిన ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు వెంటనే ఎదురుదాడికి దిగడంతో ఆ ప్రాంతం మొత్తం కాల్పుల మోతతో దద్దరిల్లింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రత్యేక పోలీసు బలగాలు, కమాండోలను రంగంలోకి దించారు. ఈ దాడికి తామే బాధ్యులమని తెహ్రీక్‌ఎతాలిబన్ పాకిస్థాన్ (టిటిపి) నుంచి విడిపోయిన 'జమాత్‌ఉల్‌అహ్రార్' అనే ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. పాకిస్థాన్‌లో భద్రతా బలగాలపై ఇటీవలి కాలంలో దాడులు పెరిగిన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

# ఘోర హెలికాప్టర్ ప్రమాదం.. 14 మంది ప్రాణాలు బలి

సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం జరిగింది. ప్రభుత్వ రంగ దిగ్గజ చమురు సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా సౌదీ జాతీయులేనని సౌదీ ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం 6 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఇంధన మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ధ్రువీకరించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ తన కథనంలో పేర్కొంది. ప్రమాదంపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఈ ఘటనపై సౌదీ అరామ్కో సంస్థ ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. రస్ తనూరా ప్రాంతం సౌదీ ఇంధన రంగానికి అత్యంత కీలకం. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినల్స్‌లో ఒకటి ఇక్కడే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా దాదాపు నాలుగు నెలల పాటు నిలిచిపోయిన కార్యకలాపాలు శుక్రవారమే ఇక్కడ తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజా ప్రమాదం జరగడం గమనార్హం. మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ ప్రగాఢ సంతాపం తెలియజేసింది. దర్యాప్తు పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# బీజేపీ, కాంగ్రెస్ రెండూ మూసీకి ఉరి

వికారాబాద్ : బీజేపీ, కాంగ్రెస్ రెండు పార్టీలూ కలిసి మూసీకి ఉరేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మోడీ భయంతోనే నేవీ రాడర్‌కు రాష్ట్ర ప్రభుత్వం 2900 ఎకరాల భూమి అప్పగించిందని తెలిపారు. దీని కోసం 12లక్షల చెట్లు నరికివేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం వికారాబాద్ పట్టణంలోని గౌలి కార్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ అధ్యక్షతన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, సర్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేటీఆర్, మెతుకు ఆనంద్ ఎన్నెపల్లి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ అప్పులు చేశాడని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే చెప్పడం సరైంది కాదన్నారు. అప్పులు చేసిన కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేండ్లలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నేవీ రాడర్‌కు భూములు అడిగితే ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బీజేపీతో కుమ్మక్కై దామగుండంలో నేవీ రాడర్‌కు భూములిచ్చిందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గ పరిధిలో పదివేల ఎకరాలకు నీళ్లు అందించే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. తాము 90శాతం పనులు పూర్తి చేశామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆ ప్రాజెక్టును పక్కన పెట్టిందని అన్నారు. కేసులకు కార్యకర్తలు, నాయకులు భయపడవద్దని తెలిపారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. వికారాబాద్ నియోజకవర్గంలో 284 పోలింగ్ బూత్‌ల్లో పది మందితో 2,840 కమిటీలు వేసుకోవడం మంచి పరిణామమన్నారు. వికారాబాద్ వెళ్తున్న క్రమంలో మొయినాబాద్‌లోని తెలంగాణ అమరవీరుడు యాదిరెడ్డి కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, మహేష్ రెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గట్టు రామచంద్రరావు, పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, వేణుగోపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, డి.వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సీషెల్స్ అరుదైన గౌరవం..
# మోదీకి ప్రతిష్ఠాత్మక అవార్డు

ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరో అరుదైన అంతర్జాతీయ గౌరవం లభించింది. పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా సీషెల్స్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరైజన్'ను ప్రదానం చేసింది. హరిత భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ దార్శనికతను ఈ అవార్డు గుర్తించింది. ప్రస్తుతం ప్రధాని మోదీ మూడు రోజుల పర్యటన నిమిత్తం సీషెల్స్‌లో ఉన్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యటనలో భాగంగా ఆయన సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినితో సమావేశమయ్యారు. అంతకుముందు, ప్రధానికి స్టేట్ హౌస్‌లో గౌరవ వందనం లభించింది. ఈ సందర్భంగా, 'మేడ్ ఇన్ ఇండియా' ఫాస్ట్ ప్యాట్రోల్ వెసెల్ (FPV) పీఎస్ లెస్‌ప్వార్‌తో పాటు ఆరు అంబులెన్స్‌లు, 10 యుటిలిటీ వాహనాలు, ఐదు లేజర్ రేడియల్ బోట్లను సీషెల్స్‌కు ప్రధాని మోదీ అందజేశారు. ఈ సహాయం సీషెల్స్ సముద్ర నిఘా సామర్థ్యాన్ని బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ పేర్కొంది. అనంతరం ఇరు దేశాల నేతలు కలిసి సీషెల్స్ నేషనల్ బొటానికల్ గార్డెన్‌లో అరుదైన 'కోకో డి మెర్' మొక్కను నాటారు. కాగా, ప్రధాని మోదీకి అంతర్జాతీయ పురస్కారాలు రావడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో ఆహార భద్రతకు చేసిన సేవలకు గాను ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ (FAO) అత్యున్నత పురస్కారం 'అగ్రికోలా మెడల్' అందుకున్నారు. గతంలో 2018లో సియోల్ శాంతి బహుమతి, ఐక్యరాజ్యసమితి 'ఛాంపియన్స్ ఆఫ్ ది ఎర్త్' అవార్డులు కూడా ఆయనను వరించాయి.

# పోలియో రహిత తెలంగాణే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ జిల్లాలో 5 లక్షలకు పైగా ఉన్న చిన్నారులకోసం 2,800 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పోలియో లేదనే భావన మనలో ఉండకూడదనీ, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. పోలియో వల్ల కలిగే నష్టాలు, అలాగే అంగ వైకల్యంపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఇంటింటి సర్వేలో వైద్య సిబ్బంది మూడు రోజులు పర్యటించి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలా, ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ పద్మజ, చైల్డ్ హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ విజయ నిర్మల, హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగారం కొనుగోళ్లు తగ్గించినందుకు థాంక్స్..
# ఫుట్‌సల్ అర్థం తెలుసా: మన్‌కీ బాత్‌లో మోదీ

ఢిల్లీ : పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో బంగారం కొనుగోళ్లు తగ్గడం సంతోషంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. తాను ఇచ్చిన పిలుపునకు స్పందించి బంగారం కొనుగోళ్లు తగ్గించడంపై ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. మనకీ బాత్ 135వ ఎపిసోడ్‌లో భాగంగా ఆదివారం ప్రధాని పలు అంశాలను ప్రస్తావించారు. నాగాలాండ్ విమెన్ ఫుట్‌సల్ లీగ్ గురించి వివరించారు. ''పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇటీవల దేశ ప్రజలకు కొన్ని విజ్ఞప్తి చేశాను. సాధ్యమైన మేర కొంతకాలం పాటు బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని చెప్పాను. నా పిలుపునకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. సందేశాల ద్వారా వారి అనుభవాలను పంచుకున్నారు. ఇంతకాలం సొంతవాహనాల్లో వెళ్లినవారు.. ఇప్పుడు ఇతరులతో కలిసి వెళ్తున్నారు. ఈసారి విదేశీ ప్రయాణాలు వాయిదా వేసుకున్నామని పలువురు సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తున్నారు'' అని మోదీ సంతోషం వ్యక్తంచేశారు. అలాగే యువత క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఈ విషయంలో నాగాలాండ్




రాష్ట్రం స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు. ''ఆ రాష్ట్రంలో 'నాగాలాండ్ బేబీ లీగ్' నడుస్తోంది. 5 నుంచి 12 ఏళ్ల మధ్య వయసులో ఉన్న చిన్నారుల్లో స్ఫూర్తి నింపి.. వారు క్రీడలవైపు మొగ్గుచూపేలా చేస్తోన్న అసాధారణ లీగ్ అది. అదే రాష్ట్రంలో నాగాలాండ్ విమెన్ ఫుట్‌సల్ లీగ్‌ను నిర్వహిస్తున్నారు. ఫుట్‌సల్ పదం చాలామందికి కొత్తగా ఉంటుంది. ఇండోర్ ఫుట్‌బాల్‌ను అలా పిలుస్తారు. ప్రతి జట్టులో కేవలం ఐదుగురు ఆటగాళ్లు మాత్రమే ఉంటారు. సాధారణ ఫుట్‌బాల్ మైదానంతో పోలిస్తే.. వారు ఆడే స్థలం చాలా చిన్నగా ఉంటుంది. దీంతో ఆటగాళ్లు చాలావేగంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఆడబిడ్డల్లోని ప్రతిభను వెలికితీయడానికి ఇది అద్భుతమైన వేదికగా నిలుస్తోంది'' అని మోదీ కొనియాడారు.

**హర్గిలా ఆర్మీని కొనియాడిన ప్రధాని..**

అంతరించిపోతున్న హర్గిలా పక్షిని రక్షించడంలో అస్సాం 'హర్గిలా ఆర్మీ' చేస్తోన్న కృషిని ప్రధాని మోదీ కొనియాడారు. ఒకప్పుడు ఈ పక్షిని అశుభంగా భావించేవారు. కానీ, ఇప్పుడు అది ఆ రాష్ట్రంలోని గ్రామాలకు ఒక గుర్తింపుగా మారిపోయింది. '' ప్రకృతిని శుభ్రంగా ఉంచడంలో కీలకపాత్ర పోషించిన ఈ పక్షిని ఒకప్పుడు చూడటానికి కూడా ఇష్టపడలేదు. దాని గూడులున్న చెట్లను కూడా కొట్టివేసేవారు'' అని ప్రధాని వెల్లడించారు.

# భగత్ సింగ్ నగర్లో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : చింతల్ సర్కిల్ పరిధిలోని 282 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ ప్రభుత్వ పాఠశాల లో పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షుడు పచ్చిమట్ల నరేందర్ గౌడ్ పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని చిన్నారుల తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన ప్రభుత్వ వైద్యాధికారి జ్యోతి, రమణి, ఈ వెంకట్ రెడ్డి (కెసిఆర్), బీసు వెంకటేశం గౌడ్, టైలర్ మల్లేష్ యాదవ్,ఈశ్వర్ , రుషినేత, కాలనికి సంబంధించిన ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలి

*** ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి**



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యానికేతన్ విద్యా సంస్థల చైర్మన్ శివరాత్రి యాదగిరి అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూంనగర్ లోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు రెండు చుక్కలు పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అందరం కలిసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

*** విద్యానగర్ కాలనీ సర్పంచ్ , ఉప సర్పంచ్ పిలుపు**



చుంచుపల్లి , ప్రజాస్ఫూర్తి : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కేంద్రంలో గ్రామ సర్పంచ్ భూక్య శాంతి శ్రీ , ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .0-5 ఏళ్ల చిన్నారులకు పోలియో వెయ్యాలని రెండు చుక్కలు వారి జీవితానికి మలుపు అని వారు అంటూ పోలియో రహిత సమాజాన్ని అందరం కలిసి నిర్మిద్దాం అని అంటూ , చిన్నారులకు పోలియో చుక్కలు వేయించుకోవాలని తల్లిదండ్రులకు వారు పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ భాగం నాగమణి , రమాదేవి , గ్రామ పెద్దలు రామారావు, వేద్రాద్రి , హెల్త్ సిబ్బంది , అంగన్వాడి , ఆశ వర్కర్లు పాల్గొన్నారు .

# ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పరిశీలించిన తహశీల్దార్



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:చుంచుపల్లి మండలంలోని బీఎల్వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను తహశీల్దార్ నాగరాజు ఆదివారం పరిశీలించారు. ఫారాల పంపిణీ సక్రమంగా జరుగుతుందా, ప్రతి అర్హుడికి చేరుతున్నాయా అనే అంశాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని సందర్శించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న తీరును పరిశీలించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు.

# ఐదు ఏళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

*** ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**




ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు,వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు , చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నీటి లీకేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి

*** టీపీసీసీ రాష్ట్ర నాయకులు పంతుల సాయి కుమార్ పటేల్**

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట రింగుబస్తి రోడ్డులో గత కొంత కాలంగా నెలకొన్న నీటి లీకేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఎన్ఎస్యుఐ మాజీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు పంతుల సాయి కుమార్ పటేల్ అన్నారు. ఆదివారం నీటి లీకేజీ సమస్యను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట కన్యాకా పరమేశ్వరి ఆలయం నుండి రింగుబస్తి రోడ్డు మార్గంలో, వేద పాఠశాల ఎదురుగా ఏళ్లుగా నిరంతరంగా రోడ్డుపై నీరు ప్రవహిస్తోందన్నారు. స్థానికుల సమాచారం ప్రకారం ఈ సమస్య కొత్తది కాదు. గత ప్రభుత్వ హయాం నుంచే ఈ ప్రాంతంలో వస్తున్న నీటిని గోవిందరాజ స్వామి కోనేరులోకి మళ్లించే ఏర్పాటు ఉండేదని స్థానికులు చెబుతున్నారన్నారు. తాజాగా హైడ్రా చర్యల నేపథ్యంలో కోనేరు ప్రాంతంలో మార్పులు జరిగిన తర్వాత, ఆ నీరు మళ్లించే మార్గం మూసుకుపోవడంతో ప్రస్తుతం అదే నీరు రోడ్డుపైకి వస్తోందని స్థానిక ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖలు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ నీరు జగద్గిరిగుట్ట కొండపై ఉన్న వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నుండి వస్తోందని కొందరు, భద్రకాళి ఆలయం వెనుక ప్రాంతం ఊడ నుంచి వస్తోందని మరికొందరు, ఇంకొందరు డ్రైనేజ్ నీరని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ నీరు మంచినీరా? డ్రైనేజ్ నీరా? అనే విషయాన్ని



అధికారులు వెంటనే నిర్ధారించాలన్నారు. ప్రస్తుతం కన్యాకా పరమేశ్వరి ఆలయం నుండి ఫంక్షన్ హాల్ మీదుగా మగ్దుం నగర్ రోడ్డు వరకు ప్రతిరోజూ నీరు ప్రవహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తోంది. రోడ్లు దెబ్బతినడం, దోమల వ్యాప్తి, దుర్వాసన, ప్రమాదాలకు అవకాశం ఏర్పడుతోందన్నారు. జీహెచ్ఎంసీ, హైదరాబాద్ వాటర్ బోర్డు, డ్రైనేజ్ శాఖ, హైడ్రా తదితర సంబంధిత అధికారులు సంయుక్తంగా స్థలాన్ని పరిశీలించి,



# సీఎం రిలీఫ్ ఫండ్ నిరు పేదల పాలిటా వరం : బీఆర్ఎస్ నేతలు



జీడిమెట్ల, ప్రజాస్ఫూర్తి : సీఎం రిలీఫ్ ఫండ్ నిరు పేదల పాలిటా వరమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన మరియాల తులసి బాయ్ కి రూ.2 లక్షలు, చింతల్ డివిజన్ చంద్రగిరి నగర్ కు చెందిన ఆది ఆంధ్ర చిన్న గిడ్డన్న కు రూ. 1.10 లక్షలు, రోడా మేస్త్రి నగర్ కు చెందిన ఆదిబ్ ఉన్నిసా బేగం కు రూ. 3.25 లక్షలు, సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీకి చెందిన అయ్యిల్ల తనిష్క్ గౌడ్ కు రూ. 60,000 లు, కూకుట్ల చిన్నమ్మ కు రూ. 2.00 లక్షల ఎల్ఓసీ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, రషీదా మహమ్మద్ రఫీ, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, కర్నెకంటి మల్లేష్, మక్సూద్ అలీ, బస్వరాజ్, కేపీ.వెంకటేష్, ఎండి. యూసుఫ్, బలరాం రెడ్డి, మెహ్రూన్నిసా బేగం, శేఖర్ రావు, ఆకుల ప్రభాకర్ గుప్తా, సామ్రాట్, దాసరి లక్ష్మణ్, వెంకట్ రెడ్డి, విజయ్, ప్రకాష్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో బిజెపి నీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

*** మెదక్ ఎంపీ రఘునందన్ రావు**






ప్రజాస్ఫూర్తి,మెదక్ జిల్లా: నూతన మెదక్ జిల్లా బిజెపి కార్యాలయాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ వర్చువల్ పద్ధతి లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు శిల పలకాన్ని ప్రారంభించిన అనంతరం మెదక్ జిల్లా జిల్లా అధ్యక్షుడు వల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బీజేపీ జెండా ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాజకీయ పార్టీకి లేనటువంటి కార్యాలయం బీజేపీకి ఉందన్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాలు ఇక్కడి నుండి అమలు అవుతాయని, నేను ఎమ్మెల్యే గా, ఎంపీ గా పోటీ చేసినప్పుడు అద్దె భవనాల్లో చాలా ఇబ్బందిగా ఉండేదని తెలిపారు. ఈ కార్యాలయం పునాది నుండి శంకుస్థాపన వరకు కృషి చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రెండు పార్టీలు అవినీతిని బహిర్గతం చేస్తూ తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి లు సురేష్, శ్రీనివాస్, ఈర్ల రంజిత్ రెడ్డి, జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు మల్లికా, నాయకులు తాళ్ళపల్లి రాజశేఖర్, పంజా విజయ్, కవిత రెడ్డి, నందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో బిఎల్ఏల పాత్ర కీలకం

**– బిఎల్ఏల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**




ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం: ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్'లో నిర్వహించిన లక్ష్మీదేవిపల్లి మండల స్థాయి సిపిఐ పక్ష బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత బిఎల్ఏలదేనని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో బోగస్ ఓట్ల తొలగింపుపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అర్హత లేని వారిని గుర్తించి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. చనిపోయిన వారు, వలస వెళ్ళిన వారి వివరాలను జాబితా నుండి తొలగించేలా చూడాలని, అర్హులైన యువతీ యువకులకు నూతన ఓటర్ల నమోదు, కార్డుల్లో తప్పుల సవరణపై ప్రజల్లో విస్తృత అవగాహన తేవాలన్నారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస రావు, మేయర్ మూడ్ గణేష్, మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి, జిల్లా సమితి సభ్యులు మామిడాల ధనలక్ష్మి, నాయకులు సపావట్ రవి, జర్పుల ఉపేందర్, కళ్లెం సత్యనారాయణ, హత్తిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదికారి డాక్టర్ పెండెం వెంకటరమణ

*** మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని అప్పుడే పుట్టిన శిశువు నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ నివేదిత లక్షాది అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాత శిశు విభాగంలో వారు పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జన్మించిన శిశువులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పోలియో రహిత నిర్మాణం చేయడంలో ప్రజలు సహకరించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి వార్డులో , ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కాబట్టి ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా , జిల్లా వ్యాక్సినేషన్ అధికారి డాక్టర్ కోటి రత్నం, జిల్లా గణాంక అధికారి బాసిత్, డాక్టర్ వాసవి, మేనేజర్ నవకాంత్, లతీఫ్, ఉపేందర్ , సిబ్బంది పాల్గొన్నారు

# సోమయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : జగద్గిరిగుట్ట డివిజన్ సోమయ్య నగర్ లో సాలాసార్ హనుమాన్ దేవాలయం దాతలుగా దాదాపు 3.50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు లు పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సోమయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ సతీష్, జనరల్ సెక్రెటరీ గణేష్, సభ్యులు దుర్గేష్, మనోజ్ , ఉదయ్, నవీన్, సత్తిరెడ్డి, కుమారస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు.. ప్రత్యేక పల్స్ పోలియో డ్రైవ్



బోడుప్పల్, ప్రజాస్ఫూర్తి : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని ఎన్ఐఎన్ కమ్యూనిటీ హాల్లో ఆదివారం పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు వైద్య బృందం పోలియో చుక్కలు వేసింది. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ సంధ్యారాణితో పాటు వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలి

*** మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ కమలానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని, తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామల శ్రీనివాస్, వెంకట్ , పన్నాభాయ్, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఆశా వర్కర్ షాకిరా తదితరులు పాల్గొన్నారు.

# జూలై 5లోపు రైతు భరోసాకు దరఖాస్తు

*** కొత్త పట్టాదారులకు జిల్లా వ్యవసాయ శాఖ సూచన**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,(ప్రజాస్ఫూర్తి): జిల్లాలో కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన అర్హులైన రైతులు రైతుభరోసా పథకం లబ్ధి కోసం జూలై 5లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు సూచించారు. జూన్ 15, 2026 నాటికి కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులకు ఈ విడతలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు.రైతులు భర్తీ చేసిన రైతుభరోసా దరఖాస్తు, ఆధార్ కార్డు, కొత్త పట్టాదారు పాస్‌బుక్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి కు జూలై 5లోపు సమర్పించాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం జూలై 30 నుంచి అర్హులైన రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. చివరి తేదీ వరకు వేచి చూడకుండా అర్హులైన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కోరారు.

# అవినీతికి కేరాఫ్ గా సర్కిల్ ఆఫీస్...!

* టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి...:
* కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా...:
* పెద్ద ఎత్తున హాజరైన కాలనీ వాసులు...:

ప్రజాస్ఫూర్తి, కుత్బుల్లాపూర్ :మన్ భూమి అక్రమ నిర్మాణాలను వెంటనే చర్యలు తీసుకోవాలని,అధికారులు నిర్లక్ష్య ధోరణి వీడాలని మహాదేవ పురం డివిజన్ కైలాశ్ హిల్స్ వాసులు డిమాండ్ చేసారు. తమ కాలనీ లో 30 ఫీట్ ల సీసి రోడ్డు ను ఆక్రమిస్తూ ప్రహరీ నిర్మాణం చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని కైలాస్ హిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కాలనీ కమాన్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు."సేవ్ అవర్ రోడ్, సేవ్ అవర్ కమ్యూనిటీ , సేవ్ అవర్ ఫ్యూచర్" అంటూ కాలనీ ప్రజలు ముక్త ఖంటంతో నినదించారు.

* అవినీతికి కేరాఫ్ గా గాజుల రామారం సర్కిల్ ...!:

ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే అక్రమ నిర్మాణాలకు అండగా వుంటున్నారని కైలాష్ హిల్స్ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ కాలనీకి చెందిన ముప్పై ఫీట్ల రోడ్డు మన్ భూమి కన్స్ట్రక్షన్ వారు ఆక్రమిస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారులకు, డిసి దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు స్థానికులు పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ స్వయంగా గాజుల రామారం డీసి క్షేత్ర స్థాయిలో పర్యటించి రోడ్డు ఆక్రమణలను కూల్చివేయాలని ఆదేశించినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అగ్రహం వ్యక్తం చేసారు. రోడ్డు పై చిన్న చిన్న డబ్బాలను తొలగించి పేదలను ఇబ్బంది పెట్టడంలో ఉన్న ఉత్సాహం బడా బాబుల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో ఎందుకు లేదని వారు ప్రశ్నిస్తున్నారు.గాజుల రామారం టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతిమయంగా మారిందని ప్రజా ఆస్తులు కాపాడటంలో విఫలం అవుతూ అక్రమ నిర్మాణాలకు అండగా ఉంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై, సిబ్బంది పై చర్యలు తీసుకువాలని కైలాష్ హిల్స్ ప్రజలు డిమాండ్ చేసారు. పోలీసుల తీరు శోచనీయం...: తమ కాలనీ లో మన్ భూమి కన్స్ట్రక్షన్ వారు రోడ్డును ఆక్రమిస్తున్నారని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా అధికారులు మా కాలనీ ప్రజలనే భయబ్రాంతులకు గురి చేసేలా వ్యవహారిస్తున్నారని కైలాష్ హిల్స్ వాసులు పేర్కొంటున్నారు. తాము పిర్యాదు చేస్తే కబ్జా విషయం సివిల్ అంశం అని తమ పిర్యాదు ను వాపస్ తీసుకొమ్మన్న పోలీసులు తాము న్యాయ పోరాటం చేస్తుంటే తిరిగి మాపైనే కేసులు పెడతాం అని అనడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు.రోడ్డు ఆక్రమణకు గురవుతున్నా చూస్తూ వుండలా అంటూ పోలీసుల జులుం నశించాలని, టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేసారు.




# పోలియో చుక్కలు పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాది

* సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలం గరిడేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ ప్రారంభించి మాట్లాడుతూ పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వరకు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యాన్ని కాపాడాలని పోలియో రహిత సమాజ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఇది అందరి బాధ్యత అని ప్రభుత్వ ఆరోగ్యశాఖ చేపడుతున్న ఈ మహత్తర కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు మన గ్రామంలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేసి చిన్నారులకు పోలియో చుక్కలు అందుబాటులో ఉన్నాయని ఏ ఒక్క చిన్నారి మిస్ కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మాతంగి సంజీవ జిల్లా డాక్టర్ నాజియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ ఎం ఎల్ హెచ్ పి అశోక్ ఏఎన్ఎం లు కవిత అంజలి అంగన్వాడీ టీచర్స్ శ్రీలక్ష్మి మంగమ్మ సరిత మేరమ్మ ధనలక్ష్మి వార్డు మెంబర్లు మామిడి అంకమ్మ ఆశా కార్యకర్తలు ఉమా సైదమ్మ ఉపేంద్ర అంజమ్మ గ్రామ ప్రజలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలి

* గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: భవిష్యత్తులో బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొందాలని గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ కోరారు. ఆదివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో ఇంటర్మీడియట్, ఎస్ ఎస్ సి పరీక్షల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను గోపా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామానికి చెందిన అతికం హారిక ఇంటర్మీడియట్లో 995/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించారు. అదేవిధంగా ముస్తాబాద్‌కు చెందిన గడ్డమీద రక్షిత ఇంటర్మీడియట్లో 965/1000 మార్కులు సాధించారు. మద్దికుంట గ్రామానికి చెందిన కదిర శ్రీహర్ష ఎస్ ఎస్ సి పరీక్షల్లో 570/600 మార్కులు సాధించి ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు సాధించారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. అనంతరం గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గోపా జిల్లా ట్రెజరర్ పదిర బాలా గౌడ్, మండల అధ్యక్షులు కదిర పర్ష రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి జువ్వాజి బాలకృష్ణ, మండల బాధ్యులు కోల దేవరాజ్, బైరగోని శ్రీనివాస్, రామచంద్రం, విద్యార్థుల తండ్రులు చిరంజీవులు గౌడ్, సత్యం, పరశురాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కు పాటుపడాలి




ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సుధాకర్ పివిసి ఎండి మీలా మహదేవ్ అన్నారు. ఆదివారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ క్లబ్ ట్రస్టు సూర్యాపేట ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూర్యాపేట పట్టణంలోని మణి దంత వైద్యశాల విద్యానగర్ నుండి కూరగాయల మార్కెట్ మీదుగా పోస్ట్ ఆఫీస్ వరకు ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లను పెంచాలని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు చెట్లను నరికియకుండా, చెట్లను సంరక్షించుకోవాలని అన్నారు. పర్యావరణానికి హాని చేస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం మానివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ సభ్యులు దేవరశెట్టి నాగరాజు, దారం శ్రీనివాస్, నెల్లుట్ల వెంకటేశ్, తల్లాడ రామచంద్రయ్య, సోమా సురేష్, రావిర్యాల సురేందర్, సోమా హేమమాలిని, తోట అలేఖ్య, గూడూరు నాగేశ్వరరావు, గుండా కిరణ్, గుండా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర జ్ఞాన సరస్వతీ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా బాసరలో ని శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారిని ఆదివారం పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో ఘన స్వాగతంపలికారు.అనంతరం ఇటీవల చోరీ జరిగిన మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మంత్రి సందర్శించి ఘటనపై ఆరా తీశారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అంతకుముందు ఇంద్రప్రస్థ గెస్ట్ హౌస్‌లో బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులు, టెండర్ల ప్రక్రియ పురోగతిపై జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి, ఆలయ ఈవో అంజనాదేవితో మంత్రి సమీక్ష నిర్వహించారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావు పటేల్, బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై మూకదాడి ప్రజాస్వామ్యంపై దాడే..!

* దోషులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి
* టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి డిమాండ్




మేడిపల్లి, ప్రజాస్ఫూర్తి :సమాజానికి నిజాలను చేరవేస్తున్న జర్నలిస్టులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రాంరెడ్డి తీవ్రంగా ఖండించారు. మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ అంబేద్కర్ నగర్‌లో జరిగిన ఘటనలో జర్నలిస్టు విష్ణుపై మూకుమ్మడిగా దాడి చేయడం, అతని ఇంటిపై రాళ్లు రువ్వడం, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేయడం, వాహనాలను ధ్వంసం చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో సీఐ జలంధర్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాలనీలో జరిగిన ఘర్షణకు సంబంధించిన దృశ్యాలను విధి నిర్వహణలో భాగంగా చిత్రీకరిస్తున్న జర్నలిస్టుపై దాడి చేయడం మీడియా స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నమని అన్నారు. ప్రజలకు సమాచారం అందిస్తున్న విలేకరులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడటం ఏ మాత్రం సహించబోమని హెచ్చరించారు.జరిగిన ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు జరిపి దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరినీ గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల భద్రతకు పోలీసులు పూర్తి హామీ ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ముఖ్య సలహాదారులు కల్వూరి ఎల్లయ్య, వి. సూర్యనారాయణ రెడ్డి, అధ్యక్షుడు శ్రీదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్, ఉపాధ్యక్షుడు చింత రమేష్, రాము యాదవ్, నాగరాజు, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, భాస్కర్, మత్స్యగిరి, భగీరథ్ రెడ్డి, కమలాకర్, కుమారస్వామి, ప్రవీణ్, వెంకట్, ఉపేందర్, సిద్ధు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఐక్యమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

– టీయూడబ్ల్యూజే– ఐజేయూ ఇల్లందు మహాసభలో వక్తలు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జర్నలిస్టులందరూ ఐక్యమత్యంతో ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుకోవాలని టీయూ డబ్ల్యూజే- ఐజేయూ జిల్లా అధ్యక్షులు జె.వి.రత్నం పిలుపునిచ్చారు. యూనియన్ ఇల్లందు డివిజన్ మహాసభ ఆదివారం ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సమీపంలోగల బాలాజీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. దుద్దుకూరి సుమంత్, ఎండి పాషాల అధ్యక్షతన నిర్వహించిన ఈ మహాసభకు డివిజన్ పరిధిలోని విలేకరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షుడు జె.వి.రత్నం, జిల్లా ప్రధాన కార్యదర్శి జి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగచందు హాజరై మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా యూనియన్ పనిచేస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో రాయితీలు, మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా యూనియన్ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక**

ఇల్లందు డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా మాదాసు నర్సి, ప్రధాన కార్యదర్శిగా సూరం శ్రావణ్ రెడ్డి, కోశాధికారిగా బి. నరేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ధారావతు వీరన్న, అన్నారపు వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సహాయ కార్యదర్శులుగా రాయల ప్రశాంత్, పరమ ప్రభాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా టి. శ్రావణ్, కార్యవర్గ సభ్యులుగా మహేందర్ రెడ్డి, విజ్ఞాన్, సలీం, శ్రీనివాస చారి, గుడిపూడి నరేష్, తావుడోజు సందీప్, తోటకూరి జయంత్, సదానంద చారి, సద్గుణ చారి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను జిల్లా నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, గుండాల, ఆళ్లపల్లి, టేకులపల్లి మండలాలకు చెందిన సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికలు, ఛానళ్ల విలేకరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలు పొందాలి: ఆరాధ్య హోటల్ ప్రారంభం

* 13వ వార్డు కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి : ఆహార పదార్థాల విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ.. వినియోగదారుల మన్ననలు పొందాలని కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం 13వ వార్డు పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరాధ్య హోటల్ ను ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా బత్తుల వాణి విప్లవ్ కుమార్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీలో శుభ్రత పాటించాలన్నారు. వినియోగదారులకు నాణ్యమైన, స్వచ్ఛమైన ఆహార పదార్థాలను అందించి, మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. హోటల్ యజమాని సతీష్ కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హోటల్ యజమాని సతీష్ స్థానిక కౌన్సిలర్ బత్తుల వాణి విప్లవ్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్లు ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, కొయ్యడ శేఖర్ గౌడ్, కోఆప్షన్ మెంబర్ సందగళ్ళ విజయ సతీష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నాయకులు చెవగోని వెంకటేష్ గౌడ్, వర్కాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలతో.. నర్మెట్ట సీ.ఐ, బచ్చన్నపేట మాజీ ఎస్.ఐ సస్పెన్షన్.

జనగామ, ప్రజాస్ఫూర్తి : అవినీతి ఆరోపణలు రుజువుకావడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ వెస్ట్ జోన్ పరిధిలోని నర్మెట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.అబ్బయ్య, గతంలో బచ్చన్నపేట ఎస్ఐగా పనిచేసి ప్రస్తుతం ఏఆర్‌కు అటాచ్‌గా ఉన్న ఎస్. ఐ షేక్ హమీద్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇద్దరు అధికారుల పై వచ్చిన అవినీతి ఆరోపణల పై శాఖాపరంగా విచారణ చేపట్టగా ఆరోపణలు నిర్ధారణ కావడంతో వారిపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పోలీస్ శాఖ లో అవినీతికి ఎలాంటి అవకాశం లేదని,విధుల్లో పారదర్శకత,క్రమశిక్షణ పాటించాల్సిందేనని ఈ చర్యల ద్వారా స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా తనిఖీ కార్యక్రమం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ మున్సిపాలిటీ 30వ వార్డు పరిధిలోని గుండ్లకుంట కాలనీలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల తనిఖీ,కొత్త ఓటర్ల నమోదు, మార్పులు,చేర్పులు, పేర్ల సవరణకు సంబంధించిన దరఖాస్తు ఫారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఆఫీసర్ తోట సుశీల,బూత్ లెవల్ ఏజెంట్ గాడిపెల్లి శ్యామ్ కుమార్ పాల్గొని ఓటర్లకు ఫారాల నింపే విధానం,అవసరమైన ధ్రువపత్రాలు,దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు, ఓటరు జాబితాలోని వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు,చేర్పులు, తొలగింపులు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహిముద్,రాజేశ్వరి, చేరాల రాజేశ్వరి, సుధీర్,రాము,వెంకన్న, గణేష్,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజమే రోటరీ క్లబ్ లక్ష్యం




మహబూబాబాద్, ప్రజా స్ఫూర్తి : మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమం జరిగింది. రోటరిక్లబ్ వ్యవస్థాపకులు మాలె నాగేశ్వరరావు,డిస్ట్రిక్ట్ లీడర్లు వద్దుల సురేందర్ రెడ్డి,బిక్కి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేమిశెట్టి కిషోర్ కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎంతోమంది పిల్లలకు రోటరీ సౌజన్యంతో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా జీవితకాలం ఆరోగ్య రక్షణ కలుగుతుందన్నారు. ఈ పోలియో చుక్కల ద్వారా పిల్లలకు రోగనిరోధక శక్తి పెరిగి ప్రాణాంతక వ్యాధుల నుండి విముక్తి చెందుతారని అన్నాడు. సేవకు పర్యాయపదంగా నిలుస్తున్న మహబూబాబాద్ రోటరిక్లబ్ ఎన్నో ప్రతిష్టాత్మక ప్రజాయుత కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తుచేశారు. ప్రపంచశాంతి, పర్యావరణం,విద్య, వైద్యం తదితర అంశాలపై స్ఫూర్తిదాయకంగా పనిచేస్తోందన్నారు.వృద్ధులు,వికలాంగులు,మహిళా స్వయం ఉపాది లక్ష్యంగా ఉన్నతమైన సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రోటరిక్లబ్ ట్రేజరర్ శంతన్ రామరాజు, సీనియర్ రొటేరియన్లు బోనగిరి గిరిధర్ గుప్తా, ముల్లంగి మోహన్ రెడ్డి, వల్లాల రమేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిలర్




భువనగిరి, ప్రజాస్ఫూర్తి : దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని 23వ వార్డు ఇందిరానగర్‌లోని బోయవాడ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ బర్రె పూజిత, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలియో వైరస్' వల్ల వచ్చే పోలియో వ్యాధి కలుషిత నీటి ద్వారా శరీరంలోకి ప్రవేశించి నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని, దీనికి చికిత్స లేదని, వ్యాక్సిన్ తీసుకోవడమే ఏకైక రక్షణ మార్గమని తెలిపారు.2014 తర్వాత దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాకపోవడం గర్వకారణమే అయినప్పటికీ, ప్రజలు ఏమాత్రం నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, "నిండు జీవితానికి రెండు చుక్కలే కీలకం" అని పేర్కొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

* ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): పోలియో రహిత భారతదేశ లక్ష్యాన్ని కొనసాగించాలంటే ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. ఆదివారం గణపురం మండలం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.అనంతరం పోలియో బూత్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే, కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సుఖదుఃఖాల్లో భాగస్వామి ఎమ్మెల్యే గండ్ర

* భూపాలపల్లిలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బిజీ పర్యటన



జయశంకర్ భూపాలపల్లి జిల్లా , (ప్రజా స్ఫూర్తి): భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో బోనగాని ప్రవీణ్ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ దంపతులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం భూపాలపల్లి పట్టణ పరిధిలో అన్నబోయిన శంకర్ ఏర్పాటు చేసిన సోలార్ ఎనర్జీ షాపును ప్రారంభించారు. తర్వాత కాశీంపల్లి గ్రామంలో ముత్యాల శ్యామ్ తండ్రి సంవత్సరిక కార్యక్రమానికి హాజరై, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించండి

: సర్పంచ్ ప్రమీల సాయిలు పిలుపు



హత్నూర్, ప్రజాస్ఫూర్తి : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామంలో 0-5 ఏళ్ల చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీల సాయిలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయ, ఆశ వర్కర్ నాగమణి పాల్గొని గ్రామంలోని చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.

# సమస్యలపై మంత్రికి వినతి పత్రం

* మాజీ ఎమ్మెల్యే గాడ్డిగారి విఠల్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, భైంసా: నిర్మల్ జిల్లా భైంసా మండలం లోని పాల్సికర్ రంగారావు ప్రాజెక్టు లో ముంపు కు గురి అయినా గుండెగాం గ్రామం విషయం బాసరలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకీ తెలిపారు. ఈ విషయంపై త్వరలోనే జిల్లా ,రాష్ట్ర సంబంధిత అధికారులతో సమావేశం జరుపుతానని హామీ ఇచ్చారు. అదేవిధంగా భైంసా పట్టణంలో హైకోర్టు స్టే వలన ఆగిపోయిన 8 వందల ఇందిరమ్మ ఇండ్లు గురించి కూడా మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా భైంసా పట్టణంలో సుమారు 20 సంవత్సరాల క్రితం పార్టీ బైపాస్ రోడ్డులో ఇరువైపులా సుమారు 1000 ఇండ్ల వరకు పునాది కట్టడం జరిగింది. వాటిలో కొన్ని సరిగా కొన్ని ఇండ్ల పునాది కూడా కూలిపోయినది. అప్పటి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఈ విషయం మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. వీటిపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుందామని మంత్రి చెప్పారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కు ఘనంగా నివాళులు

నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : బహుభాషా కోవిదుడు భారతదేశ ఆర్థిక సంస్కరణల పితామహుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన అభిమానులు మున్సిపాలిటీ సమీపంలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవి ఎల్, నరసింహారావు అలియాస్ కన్నారావు, చకిలం సంధ్యారాణి, చకిలం వేణుగోపాలరావు, కంచనపల్లి రవీందర్రావు, దొంతగాని రాజేష్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా

# అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న బుక్ స్టాల్స్ పై చర్య తీసుకోవాలి

* డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ల నవీన్ విద్య శాఖ అధికారులను డిమాండ్



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తూ ధరలు, ప్రచురణకర్తల వివరాలు ముద్రించని స్కూల్ పుస్తకాలను అమ్ముతున్న బుక్ స్టాల్స్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ అబ్బిరెడ్డి గూడెం లో మాట్లాడుతూ, జిల్లాలోని అనేక ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం నిర్దిష్ట బుక్ స్టాల్స్‌తో కుమ్మక్కై విద్యార్థులను అక్కడే పుస్తకాలు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నాయని ఆరోపించారు. మార్కెట్‌లో అమ్ముతున్న అనేక స్కూల్ పుస్తకాలపై గరిష్ట చిల్లర ధర ఎమ్మార్పీ ప్రచురణకర్త పేరు, చిరునామా, ముద్రణ వివరాలు లేకపోవడం గమనార్హమన్నారు. ధరలు , ప్రచురణకర్తల వివరాలు లేకుండా పుస్తకాలను అమ్ముతున్న వినియోగదారుల హక్కులకు విరుద్ధమని, సంబంధిత చట్టాల ప్రకారం ఇది శిక్షార్హమైన నేరమని పేర్కొన్నారు. పుస్తకాల అసలు ధర ఎంతో తెలియని పరిస్థితిలో తల్లిదండ్రుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేస్తూ తల్లిదండ్రులపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్నాయని విమర్శించారు. విద్యను వ్యాపారంగా మార్చే ఈ ధోరణిని ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లాలోని అన్ని బుక్ స్టాల్స్‌పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, ధరలు , ప్రచురణకర్తల వివరాలు లేని పుస్తకాల విక్రయాలను నిలిపివేయాలని, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి షేక్ యాకోబ్, డి వై ఎఫ్ ఐ గ్రామ నాయకులు ఎర్రమళ్ళ దేవా,మల్లం పవన్,లచ్చిమల్ల సందీప్, ఆనంతు, సంతోష్, విజయ్ చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు పాలించిన పాలకులు బాసర క్షేత్రాన్ని పట్టించుకోలేదు

* నిధులు ఇవ్వాలని మంత్రి జూపల్లి ని కోరిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



ప్రజాస్ఫూర్తి, భైంసా: గత పది సంవత్సరాల పాలనలో నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకబడిందని పదేపదే అసెంబ్లీలో తాను ప్రస్తావించడం జరిగిందని, బాసర క్షేత్రం పై పలుమార్లు మాట్లాడడం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర అమ్మవారి ఆలయానికి 350కోట్లు కేటాయించి, పనులు ప్రారంభించినందుకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. భైంసాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కి మంత్రి జూపల్లి కృష్ణారావు రావడంతో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం, అప్పటి పాలకులు బాసరను విస్మరించారని 50 కోట్లు అప్పట్లో కేటాయించి, పనులు చేయలేదన్నారు. ముధోల్ నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు ఇచ్చారని ఇది మా ప్రభుత్వం అన్నారు. రాజశేఖర్ రెడ్డి కలలుగన్న 28 ప్యాకేజీ పూర్తి చేస్తే ముధోల్ నియోజకవర్గం లో 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, 700 కోట్లు కేటాయించి ప్యాకేజీ పనులు పూర్తి చేయాల్సిందిగా కోరారు. అప్పటి ప్రభుత్వం పాలకులు భైంసాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు పూర్తికాకముందే ప్రారంభించారని, సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడంతో డ్రైనేజీ రోడ్ల నిర్మాణానికి నిధులు ఇచ్చి పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చామన్నారు.

# జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చర్యలు ముమ్మరం



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ప్రజాస్ఫూర్తి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు చర్యలను మరింత ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు ఆదివారం సీసీఎస్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో జిల్లా నార్కోటిక్స్ విభాగం పోలీసులు నార్కోటిక్స్ జాగిలంతో కలిసి భూపాలపల్లి బస్టాండ్, బాంబులగడ్డతో పాటు గంజాయి వినియోగానికి అవకాశం ఉన్న అనుమానిత ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించారు.గతంలో గంజాయి సేవిస్తూ లేదా అక్రమ రవాణాలో పట్టుబడిన వారి నివాసాలు, అనుమానితుల ఇళ్లలోనూ తనిఖీలు చేపట్టారు. జిల్లాను డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని, మాదకద్రవ్యాల వినియోగం, నిల్వ, అక్రమ రవాణాపై ఎలాంటి రాజీ ఉండదని పోలీసులు స్పష్టం చేశారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే 100 లేదా 8712658111 నంబర్లకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సోదాల్లో నార్కోటిక్స్ విభాగం ఆర్ఎస్ఐ రాజేష్, సిబ్బంది శ్రీనివాస్, ప్రశాంత్, శ్రీనివాస్, డాగ్ హ్యాండ్లర్ శ్రీధర్ పాల్గొన్నారు.

# ఘనంగా రామ్ కో సిమెంట్ తాపి మేస్త్రిల ఆత్మీయ సమావేశం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణంలో రామ్ కో సిమెంట్ ను ఆదరిస్తున్న వినియోగదారులకు, తాపీ మేస్త్రీ లకు, డీలర్లకు ప్రతి ఒక్కరికి రాంకో సిమెంట్ సిమెంట్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ శరవణన్ ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలో అంతటి విజయ ఫంక్షన్ హాల్ నందు జరిగిన రామ్ కో సిమెంట్ ఆత్మీయ సమావేశంలో పెద్ద సంఖ్యలో సూర్యాపేట తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు తాపీ మేస్త్రీ సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ తాపి మేస్త్రి సంఘం అధ్యక్షులు రెబల్ శ్రీను మాట్లాడుతూ రామ్ కో సిమెంట్ యాజమాన్యం తాపీ మేస్త్రీలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సూర్యాపేటలో తల్లాడ గోపయ్య మొట్టమొదట డీలర్ గా పనిచేసి రామ్ కో సిమెంట్ అమ్మారని, వారికి ఈ సందర్భంగా ఘనంగా ఘనంగా నివాళులు అర్పించారు. తాపి మేస్త్రి లకు కంపెనీ వారు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాంకో సిమెంట్ ప్రస్తుతం వెంకటస్వామి రాజా మరియు అభినవ్ రాజాలు నడిపిస్తున్నారని కొత్తగా హార్డ్ వర్క్ పేరుతో 14 ఉత్పత్తులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో డీలర్లు తల్లాడ వెంకటేశ్వర్లు ,మొరిశెట్టి సంతోష్ కుమార్ , వీర్లపాటి శ్రీనివాసు,కడారి వెంకన్న, సేల్స్ టీం శివప్రసాద్, రాజశేఖర్, సునీల్, సురేష్,బాలకృష్ణ,శర్వానంద్, శివ ,శంకర్ , సూర్యాపేట డివిజన్ తాపి మేస్త్రిల సంఘం నాయకులు అంజయ్య, నాగన్న, కోట శ్రవణ్, పగిళ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

: తూఫ్రాన్ పేట సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తూఫ్రాన్ పేట సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం అన్నారు. చౌటుప్పల్ మండలం తూఫ్రాన్ పేట గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం ఆదివారం ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఏర్పుల విజయ్ కుమార్, ఉప సర్పంచ్ ముద్దం రమేష్, వార్డు సభ్యుడు బక్కతట్ల శ్రీకాంత్, ఏఎన్ఎం సునీత, ఎం పి హెచ్ ఎ ప్రవీణ్ రెడ్డి, ఆశ వర్కర్ రేణుక, అంగన్వాడీ టీచర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో ప్రతి బిడ్డకు రక్షణ కవచం

- చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పల్స్ పోలియో ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు రక్షణ కవచమని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రిలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. తల్లిదండ్రులు తమ ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. 0నుంచి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు బాధ్యతగా పోలియో చుక్కలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి, చింతల ఉమామహేశ్వరి సాయిలు, ఎండి హను బాయ్, బత్తుల జయమ్మ దాసు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుమన్ కళ్యాణ్, మండల వైద్యాధికారులు చింతకింది కాటంరాజు, పాండురంగారావు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

: ఎమ్మెల్యే కడియం



లింగాల ఘణపురం / జనగామ, ప్రజా స్ఫూర్తి : అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరి గా పల్స్ పోలియో చుక్కలు వేయించాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపు నిచ్చారు. ఆదివారం లింగాల ఘణపు రం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన పల్స్ పోలియో ప్రారంభోత్సవ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యులు,తహసీల్దార్ అండాలు వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మ న్ కొల్లూరి శివకుమార్, తాజా, మాజీ, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యక ర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# అరుణ తల్లి పిల్లల నూతన హాస్పిటల్ ప్రారంభం



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని రెడ్డి బజార్ డా" అరుణ, డా" సాగర్ నూతనంగా ఏర్పాటు చేసిన అరుణ తల్లి,పిల్లల ఆసుపత్రిని మాజీ మంత్రులు రెడ్యా నాయక్,సత్యవతి రాథోడ్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎమ్మెల్సీ తక్కలపల్లి రవీందర్రావు మహబూబాబాద్ మాజీ ఎంపీ, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత భద్ర నాయక్ తల్లి పిల్లలకు ఒకే దగ్గర ట్రీట్మెంట్ ఇవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉంటారన్నారు. మహబూబాబాద్ పట్టణంలో అన్ని సౌకర్యాలు అత్యధిక ఇన్స్ట్రుమెంట్స్ కలిగిన అరుణ తల్లి పిల్లల హాస్పిటల్ నిర్మించడం గొప్ప శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ హిమబిందు,19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణ జ్ఞానేశ్వర్, 36 వ వార్డు కౌన్సిలర్ ముత్యం వెంకన్న గౌడ్,మహబూబ్ పాషా,నవీనరావు,సర్పంచ్ ఆయుబ్ ఖాన్,ప్రముఖులు,తదితరులు పాల్గొన్నారు.

## రాపోలు లక్ష్మణ్‌కు టి.యు.డ.బ్ల్యూ.జే, ఐ.జే.యు జిల్లా శాఖ ఘన నివాళి



పాలకుర్తి / జనగామ, ప్రజాస్ఫూర్తి : టి.యు.డ.బ్ల్యూ.జే, ఐ.జే.యు జిల్లా శాఖ సభ్యుడు, పాలకుర్తి నియోజక వర్గానికి చెందిన 10 టీవీ మీడియా ప్రతినిధి రాపోలు లక్ష్మణ్ వైజాగ్ రైల్వే స్టేషన్ లో గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందడం పట్ల టి.యు.డ.బ్ల్యూ.జే, ఐ.జే.యు జిల్లా శాఖ తీవ్ర దిగ్భ్రాం తి వ్యక్తం చేసింది. ఆదివారం పాలకుర్తి లోని ఆయన స్వగృహంలో తన పార్థివ దేహానికి సంఘ నాయకులు పూలమా లలు వేసి నివాళులర్పించారు. అనంత రం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, జర్నలిస్టు వృత్తిలో లక్ష్మణ్ అందించిన సేవలు చిర స్మరణీయమని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగ వంతుణ్ని ప్రార్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెంకట స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బిక్షపతి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కె. ఉ పేందర్, నాయకులు ఉపేందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

**- అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అంకిరెడ్డిగూడెం సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ 0నుంచి 5సంవత్సరాల లోపు చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాసు మహేష్ గౌడ్, జి పద్మ, ఆశా వర్కర్లు బొడిగె అమృత, బొల్లు అండాలు, అంగన్వాడి టీచర్స్ నల్ల జయప్రద, సప్పిడి కల్పన, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అండ

* **విద్యార్థినీలకు సైకిళ్ల పంపిణీ**
* **తిరందాసు జగన్నాథ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: నిరుపేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్ అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులోని లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ కార్యాలయంలో ఆదివారం నిరుపేద విద్యార్థినీలకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరందాసు జగన్నాథ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు పాఠశాలలకు, దూర ప్రాంతాలకు నడిచి వెళ్లాల్సిన పరిస్థితి మా దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థినీలకు ఆటంకం కలగకుండా వారికి సాయం చేయాలని, సైకిళ్లు చదువుకు ఎంతో ఉపయోగపడతాయని నిర్ణయించుకున్నామన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ సభ్యులు దాచేపల్లి రాజు సహకారంతో పేద విద్యార్థినీలకు సైకిళ్లను పంపిణీ చేశామన్నారు. భవిష్యత్తులో వారి విద్యాభ్యాసానికి మరింత ప్రోత్సహిస్తామన్నారు. సైకిల్లు అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్త, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, క్లబ్ జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, కాసుల వెంకటేశం, వేముల నరసింహ, చింతల ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్



జనగామ, ప్రజాస్ఫూర్తి : ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ మండల పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్వయంగా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలియో నిర్మూలనలో పల్స్ పోలియో కార్యక్రమం కీలకమని, జిల్లా లోని ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బం ది తదితరులు పాల్గొన్నారు.

# బగారాలో జెర్రీ.. గండు చీమ







- **డబ్బుపై ఉన్న ధ్యాస.. నాణ్యతపై కరువు**
- **పట్టించుకోని దేవస్థానం కమిటీ**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఆదివారం వచ్చింది.. అమ్మవారిని దర్శించుకుని.. విందు చేసుకుందాం అనుకున్న ఓ స్నేహితుల బృందానికి గట్టి షాక్ తగిలింది. తినడానికి వండించుకున్న బగారాలో జెర్రీ, మరొకరికి గండు చీమ ప్రత్యక్షమయ్యాయి. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అల్లాపురం సమీపంలో శ్రీ సరళ మైసమ్మ దేవాలయం ఉంది. గురు, ఆదివారాల్లో అమ్మవారికి మొక్కు తీర్చుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. అదేవిధంగా వారం రోజులు పనిచేసిన ఉద్యోగులు వారాంతంలో విందులు చేసుకోవడానికి, సేద తీరడానికి సైతం వస్తుంటారు.

* **డబ్బుపై ఉన్న ధ్యాస.. నాణ్యతపై కరువు**

ప్రసిద్ధి చెందిన దేవాలయం కావడంతో దేవాలయ పరిసర ప్రాంతాల్లో కొంతమంది వచ్చిన భక్తులకు వంటలు చేస్తుంటారు. ఈ క్రమంలోనే ఒక స్నేహితుల బృందం అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం విందు చేసుకోవడానికి వంటలు చేయించుకున్నారు. భోజనానికి బగారా అన్నం వండించుకున్నారు. భోజనం చేసేందుకు వడ్డించుకున్నాక, బగారా అన్నంలో జెర్రి కనిపించింది. దీంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. భయాందోళనకు గురయ్యారు. అన్నంలో జెర్రీ వచ్చింది, మాంసం కూడా సరిగ్గా ఉండాలా అందులో ఏమైనా పడిందా అని వంటలు చేసిన వారిని ప్రశ్నించారు. వారు పొరపాటు జరిగిందని బ్రతిమిలాడగా, భోజనం చేయకుండానే వెళ్లిపోయారు. ఇది చూస్తున్న అక్కడే ఉన్న మరో స్నేహితుల బృందం భయపడుతూనే భోజనం చేయడానికి సన్నద్ధమయ్యారు. బగారా అన్నం వడ్డించుకుని తింటుండగా, అందులో గండు చీమ వచ్చింది. దీంతో ఒక్కసారిగా భోజనం అక్కడే వదిలేసి, డబ్బులు ఇచ్చి భోజనం తయారు చేయించుకుంటున్నాం, మీరు మాత్రం శ్రద్ధగా వంటకాలు చేస్తూ, మా ప్రాణాల మీదికి తెస్తున్నారని వంట చేసే వారితో వాగ్వాదానికి దిగారు. డబ్బులు ఎగ్గొట్టడానికి మీరు ఇలా చేస్తున్నారని ఆ స్నేహితుల బృందాన్ని కించపరచడంతో, చేయించిన వంటకాలన్నీ అక్కడే వదిలేసి, వంటలు చేసిన వారికి డబ్బులు ఇచ్చి వెళ్లిపోయారు.

* **పట్టించుకోని దేవస్థాన కమిటీ**

దేవస్థాన కమిటీ పరిసరాల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నా, శ్రీ సరళ మైసమ్మ దేవస్థాన కమిటీ పట్టించుకోవడంలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దేవస్థాన పరిసరాల్లో వంటకాలు చేసేందుకు వీరు ఏర్పాటు చేసుకున్న గుడిసెలు, షెడ్లు అక్రమమా, సక్రమమా అని ప్రశ్నిస్తున్నారు. షెడ్లు, గుడిసెల వద్ద నుంచి దేవస్థాన కమిటీకి అద్దె రూపంలో ఏమైనా చెల్లిస్తారా అని గుసగుసలాడుకుంటున్నారు.

## మున్నూరు కాపు కొమురంభీం
## ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా గజ్జల లక్ష్మణ్ ఏకగ్రీవం



ఆసిఫాబాద్ జిల్లా, (ప్రజా స్ఫూర్తి): కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా మున్నూరు కాపు సంఘం (పటేల్స్) నూతన జిల్లా కమిటీ ఆదివారం ఏకగ్రీవంగా ఏర్పాటైంది. తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, ముఖ్య నాయకులు చెన్న సోమశేఖర్ సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఈ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘం జిల్లా అధ్యక్షుడిగా గజ్జల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శిగా అనిశెట్టి సదాశివ్, కోశాధికారిగా మిట్ట దేవేందర్ ఎన్నికయ్యారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షుడిగా బొలిశెట్టి మహేష్‌తో పాటు పలువురు నాయకులు నియమితులయ్యారు. మహిళా విభాగం జిల్లా కమిటీ అధ్యక్షురాలుగా కుందారపు శంకరమ్మ, ప్రధాన కార్యదర్శిగా కచ్చకాయల జ్యోతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ శుభాకాంక్షలు తెలుపుతూ, జిల్లా వ్యాప్తంగా మున్నూరు కాపు సమాజ ఐక్యత, హక్కులు , అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇండ్ల పట్టాలు ఇచ్చేవరకు ఇంచ్ కదిలేది లేదు

* **బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్ : మొయినాబాద్ మండలం హిమాయత్‌నగర్ గ్రామంలో ఇంటి స్థలాల రద్దును నిరసిస్తూ గ్రామస్తులు చేపట్టిన నిరాహార దీక్షకు బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నాయకులు సంఘీభావం ప్రకటించారు. గ్రామంలోని సర్వే నంబర్ 151లో 2007 సంవత్సరంలో 290 మంది పేద లబ్ధిదారులకు 60 గజాల చొప్పున ఇంటి స్థలాలు కేటాయించగా, ప్రస్తుతం ఆ భూమిని మార్కెట్ నిర్మాణానికి కేటాయిస్తూ స్థలాల కేటాయింపును రద్దు చేయడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన నిరాహార దీక్షలో బీఎస్పీ చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జి సయ్యద్ అమీర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 290 మంది లబ్ధిదారులకు గతంలో ఇచ్చిన ఇంటి స్థలాలను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమని, ప్రజా వ్యతిరేక చర్య అని విమర్శించారు. పేదల ఓట్లతో అధికారంలోకి వచ్చి, అనంతరం వారికి ఇచ్చిన హామీలను విస్మరించడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. "ఏ జమీన్ సర్కారీ హై, ఓ జమీన్ హమారీ హై" అనే బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షిరామ్ సిద్ధాంతాన్ని గుర్తుచేస్తూ, ప్రభుత్వ భూములు ప్రజల సంక్షేమానికే వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. మార్కెట్ కోసం కేటాయించిన భూమి నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని, లబ్ధిదారులందరికీ ఇంటి స్థలాల పట్టాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల పట్టాలు అందించే వరకు ఉద్యమం కొనసాగుతుందని, బాధిత కుటుంబాలకు బీఎస్పీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు బుర్ర అనంతరాములు, నాయకులు ఎం. రవీందర్, సీపీఐ చేవెళ్ల ఇన్‌చార్జి కె. రామస్వామి, ఏఐటీయూసీ నాయకులు మల్లేష్, సురేష్, ప్రభాకర్, పాండు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కట్టమీద శ్రీను, శాంతి యోజన సంఘం అధ్యక్షుడు కుమ్మరి విట్టల్, మైనార్టీ యూత్ అధ్యక్షుడు మొహమ్మద్ ఖరీఫ్, సేవాలాల్ యూత్ అధ్యక్షుడు గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

* **మండల వ్యాప్తంగా 52, 31 హై-రిస్క్ ప్రాంతాల్లో పోలియో కేంద్రాల ఏర్పాటు**
* **చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్ గౌడ్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్‌గౌడ్ అన్నారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. డిప్యూటీ డిఎంహెచ్వో డా. సుమన్ కళ్యాణ్ పర్యవేక్షణలో తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సి.హెచ్. కాటం రాజు ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల వ్యాప్తంగా 52పోలియో కేంద్రాల్లో, 31హైరిస్క్ ప్రాంతాల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం సామాజిక ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ హాజరై, ప్రారంభించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ 0నుంచి 5సంవత్సరాల లోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఏదైనా కారణంతో పోలియో చుక్కలు వేయించని చిన్నారులకు సోమవారం, మంగళవారం ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఇట్టి అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజు మాట్లాడుతూ చౌటుప్పల్ మండల వ్యాప్తంగా 6,795మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొనసం రాకేష్ రెడ్డి, పాక చిరంజీవి, బత్తుల జయమ్మ దాసు, చింతల ఉమామహేశ్వరి సాయిలు, ఎండీ హన్నుబాయి, ఆరోగ్య సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఎం.ల్.హెచ్.పి.లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్థోపెడిక్ వైద్య శిబిరం




నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గోల్డ్ ఆధ్వర్యంలో మలక్ పేట యశోద డాక్టర్ల సహకారంతో స్థానిక లయన్స్ భవన్లో ఉచిత ఆర్తో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆర్థోపెడిక్ డాక్టర్ కీర్తి పాలడుగు,డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, మోకాళ్ల నొప్పులు ఇతర కీళ్ల నొప్పులు ఉన్న పేషెంట్లకు పరీక్షలు జరిపి తగిన మందులను అందజేశారు అలాగే సర్జరీ అవసరం ఉన్నవాళ్ళకు ఆసుపత్రికి రావాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ గోల్డ్ అధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్ కార్యదర్శి ఇటికాల రవికుమార్ కోశాధికారి చుక్కల్ల రవీంద్ర చారి బాల బ్రహ్మాజీ మదనాచారి వెంకటేశ్వర్లు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మహబూబాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి రవి రాథోడ్ మహబూబాబాద్ లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ముఖ్య అతిథిగా పాల్గొని 05 లోపు పిల్లలకు పోలియో చుక్కలు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర పల్స్ పోలియో పరిశీలకులు డాక్టర్ జాన్ బాబు పట్టణంలోని సాలార్ తండా పల్స్ పోలియో చుక్కల కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించి 100% పిల్లలకు పోలియో చుక్కలు అందజేయాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ జిల్లాలో 469 పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేసి 76,660 మంది పిల్లలకు గాను73,570 వేసినట్లు అనగా 96% వేసినట్లుగా ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస్ రావు, మున్సిపల్ చైర్మన్ జ్యోతి, వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శివకుమార్,డిప్యూటీ డెమో రాజ్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ స్వామి,పురుషోత్తం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## షాద్‌నగర్ నియోజక వర్గంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. వైద్యాధికారుల సమక్షంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ జిల్లాలో ముఖ్యమంత్రి సభ సక్సెస్

* మూసి నది ప్రక్షాళన చేయడమే తన జీవిత లక్ష్యం
* ఎస్ ఎల్ బి సి ని డిండి ప్రాజెక్టును పూర్తి చేస్తాం.
* ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.





నల్లగొండ, ప్రజాస్ఫూర్తి : ఎవరు అడ్డుకున్న ఎవరు నిరాహార దీక్ష చేసిన మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామని తన జీవిత లక్ష్యం కూడా అదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క నగల్ మండల కేంద్రంలో 13 వేల కోట్లతో 6300 కిలోమీటర్ల నూతన రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన పైలాన్ ను ఆవిష్కరించిన అనంతరం జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాలలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నల్లగొండ ప్రజల అభిమాన నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం త్యాగం చేసి తెలంగాణ కోసం పోరాడని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు తాము తెలంగాణ కోసం త్యాగం చేశామని గొప్పలు చెప్తున్నారని వాళ్ళు చేసింది రాజీనామాలు ఎలక్షన్లో కలెక్షన్లు మాత్రమేనని కోమటిరెడ్డి చేసింది అసలైన త్యాగమన్నారు. బావా బామ్మర్దులు తెలంగాణలో తిరుగుతూ ప్రజా పాలన పోతుంది మళ్ళీ తామే అధికారంలోకి వస్తామని విష ప్రచారం చేస్తున్నారని ఎందుకు ప్రజాపాలనొప్పి వాలన్నారు. లక్షల రేషన్ కార్డులు ఇచ్చినందుకా, తెలంగాణ ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసినందుకా, మహిళలకు ఉచితపత్తు ప్రవేశపెట్టినందుకా రైతు రుణమాఫీ రైతు భరోసా విద్యార్థులకు ఉదయం అల్పాహారం పెట్టినందుకా అని ప్రశ్నించారు. 2034 వరకు అధికారం తమదేనని ధీమా వ్యక్తపరిచారు. టిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలు రాష్ట్రంలో విధ్వంసం సృష్టించి కోట్ల రూపాయల కొల్లగొట్టి వేల ఎకరాలలో ఫామ్ అవుజు లు నిర్మించి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే ఓర్వడం లేదన్నారు. ఎన్నికల నాటికి ఎస్ఎల్బీసీని డిండి ప్రాజెక్టును పూర్తి చేసి సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని హామీ ఇచ్చారు టిఆర్ఎస్ కు గత చరిత్రనేకాని భవిష్యత్తు లేదని అన్నారు. కోమటిరెడ్డి రఘువీరారెడ్డి కోరినఅన్ని పథకాలను పూర్తి చేస్తామన్నారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 13 వేలకోట్లతో 6000 కిలోమీటర్లు రోడ్లు నిర్మించడం చరిత్రలో నిలుస్తుంది అన్నారు రాష్ట్ర రోడ్డు వెంకటరెడ్డి చేసిన సాహసం వలన రోడ్లన్నీ వేగంగా అభివృద్ధి చెందుతాయి అన్నారు రాష్ట్రంలో 90 వేల కోట్లతో రోడ్ల నిర్మాణాలు నడుస్తున్నాయన్నారు ప్రజాపాలనలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా నడుచున్నాయని మహిళలకు వడ్డీ లేని రుణాలు నిరమ్మ ఇండ్లు సన్నబియ్యం రేషన్ కార్డులు ఉచిత కరెంటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి అట్లూరు లక్ష్మణ్ మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు చైర్మన్లు డిసిసి అధ్యక్షుడు ఉన్నకైలాస నేత కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు సర్పంచ్లు ఎంపీటీసీలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పరిశీలించిన డీసీపీ రాజా మహేంద్ర నాయక్



జనగామ, ప్రజాస్ఫూర్తి : వెస్ట్ జోన్ డీసీపీ రాజామహేంద్ర నాయక్ ఆదివారం జి ల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీసు శాఖ లోని సీసీటీన్ ఎస్ అప్‌డేషన్ పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న కేసు ల ఫైళ్లను పరిశీలించిన డీసీపీ, పాత కే సులకు సంబంధించిన సీసీటీన్స్ అప్‌డే షన్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. రెండు రోజులలోపు అన్ని పెండింగ్ అప్‌డేషన్ పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశిం చారు. కేసుల వివరాలను ఎప్పటికప్పు డు సీసీటీన్స్ లో నమోదు చేయడం ద్వారా దర్యాప్తు, రికార్డుల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగుతుంద ని డీసీపీ పేర్కొన్నారు. పోలీసు సిబ్బం ది బాధ్యతాయుతంగా విధులు నిర్వ హిస్తూపెం డింగ్ పనులను నిర్ణీత గడు వు లో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భం లో ఆయన వెంట ఏసీపీ బీమ్ శర్మ, సీఐ సత్యనారాయణ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్డు పనులను పరిశీలించిన

* మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు ఇటీవల ప్రారంభించిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఆదివారం జర్నలిస్టులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, జర్నలిస్టుల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల కాలనీలో మౌలిక సదుపాయాల కల్పన కు మున్సిపాలిటీ తరఫున అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మెదక్ పట్టణంలోని 14, 15వ వార్డు లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ దొంతి లక్ష్మీ ముత్యం గౌడ్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు శంకర్ దయాల్ చారి,కమాటి కృష్ణ,సంగమేశ్వర్, ఉషయ్య,సుబ్బు, ఆంజనేయులు, ఫణి, కృష్ణమూర్తి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కోటుతో కోట ఎక్కాడు.. పక్కా ప్లాన్‌తో చంపేశాడు



దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పుణె వ్యాపారవేత్త కేతన్ అగర్వాల్ హత్య కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అతడికి కాబోయే భార్య సియా గోయల్, తన ప్రియుడు చేతన్ చౌదరి తో కలిసి హత్య చేసిందని మృతుడి తండ్రి చెబుతున్నారు. పక్కా వ్యూహం ప్రకారమే కేతన్‌ను హత్య చేసినట్లు తాజాగా సీన్ రీ క్రియేషన్ తర్వాత తెలిసిందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. నిజానికి జూన్ 4నే కేతన్ అగర్వాల్ హత్యకు వీరిద్దరూ పన్నాగం పన్నారు. కానీ, ఆ రోజు కుదరలేదు. దీంతో పక్కా ప్లాన్ ప్రకారం జూన్ 18న అమలు చేసేందుకు వ్యూహరచన చేశారు. ఉదయం 7 నుంచి దాదాపు 10 గంటల పాటు వ్యూహాన్ని అమలుపరిచినట్లు తెలుస్తోంది.

* 7 గంటల నుంచే చేతన్ తన ప్లాన్ అమలు పరచడం మొదలు పెట్టాడు. తనను ట్రాక్ చేయడానికి వీల్లేకుండా.. మొబైల్ డేటాను ఆఫ్ చేశాడు. జీపీఎస్ ఆప్షన్‌ను కూడా డిజేబుల్ చేశాడు.
* 8 గంటలకు తన షాప్ దగ్గరికి వెళ్లాడు. తాను షాప్ నుంచి ఎక్కడికీ వెళ్లలేదని చెప్పేలా.. తన వ్యక్తిగత ఫోన్‌ను అక్కడే ఉంచేశాడు. ఎవరైనా ఫోన్ చేస్తే లిఫ్ట్ చేసి మాట్లాడాలని అక్కడి ఓ వర్కర్‌కు చెప్పాడు.
* అక్కడ పని చేస్తున్న ఉద్యోగుల్లో ఒకరి ఫోన్ తీసుకొని లోహగఢ్‌కు బయల్దేరాడు. మధ్యలో ఎవరితోనైనా మాట్లాడాల్సి వస్తే.. అదే ఫోన్ నుంచి ఫోన్ చేశాడు.
* సమయం దాదాపు మధ్యాహ్నం 2 గంటలు.. అటుఇటుగా 33 డిగ్రీల ఉష్ణోగ్రత ఉంది. అయినప్పటికీ.. భద్రతా సిబ్బంది తనను గుర్తించకుండా ఓ హుడీ ధరించి.. ఎవరికీ అనుమానం రాకుండా కొండపైకి చేరుకున్నాడు.
* ముందుగా అనుకున్నట్లుగానే సియా గోయల్, కేతన్ అగర్వాల్‌ను కోట అంచుదగ్గరికి తీసుకొచ్చింది. అప్పటికి సమయం దాదాపు మధ్యాహ్నం 2.30 గంటలు. చేతన్ చౌదరికి సిగ్నల్ ఇస్తున్నట్లుగా అతడికి కనిపించేలా కూర్చుంది. అప్పటి వరకు దాక్కొని ఉన్న చేతన్ బయటకొచ్చి కేతన్‌ను లోయలోకి నెట్టేశాడు.
* అంతా సజావుగా జరిగిపోయింది. తనపై ఎవరికీ అనుమానం రాదని నిర్ధరించుకున్న తర్వాత సాయంత్రం 5.40 సమయంలో ఇంటర్నెట్‌ను ఆన్ చేశాడు.
* అయితే, ఇక్కడే దర్యాప్తు అధికారులకు ఓ ఆధారం దొరికింది. దాదాపు 10గంటల 40 నిమిషాల పాటు అతడు ఇంటర్నెట్ ఆఫ్ చేశాడన్న అనుమానం కలిగింది. సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించగా.. కోటుతో కోట వైపు వెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. మరోవైపు అతడి నెంబర్‌కు ఫోన్ చేస్తే.. వేరేవాళ్లు ఎత్తి మాట్లాడినట్లు పోలీసులు గుర్తించారు.

ఈ నేపథ్యంలోనే చేతన్‌ను విడిగా సీన్ రీ క్రియేషన్ కోసం తీసుకురానున్నట్లు పోలీసువర్గాలు తెలిపాయి. తద్వారా హత్యకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టవచ్చని భావిస్తున్నారు.

## సహకార రంగంలో ఆదర్శంగా 'శ్రీ రామలింగేశ్వర' సమితి

* 14వ వార్షికోత్సవ మహాసభ ఘనంగా నిర్వహణ



ప్రజాస్ఫూర్తి , షాద్నగర్ : షాద్ నగర్ పట్టణంలోని స్థానిక ఏబీ కన్వెన్షన్ హాల్‌లో శ్రీ రామలింగేశ్వర పరస్పర సహాయక సహకార సంఘాల సమితి 14వ వార్షికోత్సవ మహాసభ ఘనంగా జరిగింది. సమితి అధ్యక్షులు గుంటుక జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సహకార రంగ నిపుణులు, ప్రముఖులు, సహకార భారతి తెలంగాణ ప్రాంత అధ్యక్షులు యెక్కటి ఉపేందర్ రెడ్డి, రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ తెలంగాణ ప్రాంత కార్యనిర్వాహకులు కాచం రమేష్, ఇంపాక్ట్ ఫౌండేషన్ మోటివేటర్ నివేదిత, సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగిళ్ళ కుమారస్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ సమితి పరిధిలోని 51 సభ్య సంఘాల ద్వారా సుమారు 12 వేల మంది సభ్యులకు మెరుగైన ఆర్థిక సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రూ. 32 కోట్ల పొదుపులు, రూ. 34 కోట్ల రుణాల పంపిణీతో సమితి ఆర్థికంగా బలోపేతమై ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా విశిష్ట సభ్యులను సన్మానించారు. సమితి సీఈవో పంతంగి సుమంత్ కుమార్, పాలకవర్గ సభ్యులు, సుమారు 400 మంది సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆకుల పెంటయ్య

* సీ.హెచ్ రాజారెడ్డి.



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కార్మిక సంఘాల వ్యవస్థాపకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఆకుల పెంటయ్య తన జీవితాన్ని కార్మిక వర్గానికి అంకితం చేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని మాజీ ఎమ్మెల్యే,ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు సీ.హెచ్ రాజారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ఆకుల పెంటయ్య స్మారక భవన్ లో బుడిగ వీరస్వామి అధ్యక్షతన నిర్వహించిన పెంటయ్య 14వ వర్ధంతి సభలో రాజారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆకుల పెంటయ్య కీలక పాత్ర పోషించారని, గత ఐదు ద శాబ్దాలుగా కార్మిక సంఘాల నిర్మాణం, కార్మికుల హక్కుల సాధన, వేతనాల పెంపు కోసం నిరంతరం పోరాడి రాష్ట్రం లో ఆదర్శ యూనియన్ నాయకుడిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. డివిజన్ కమిటీలో బాధ్యతలు నిర్వహిస్తూ కమ్యూనిస్టు ఉద్యమ విస్తరణకు, కార్మిక వర్గ అభ్యున్నతికి విశేష సేవలందించా రని కొనియాడారు. పట్టణ మున్సిపాల్ వైస్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో పట్టణ అభివృద్ధికి కృషి చేసి, నీతి,నిజాయితీతో కూడిన ప్రజానాయకుడిగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ కార్మిక హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు, షాప్స్ అండ్ గ్రీన్ మార్కెట్ హమాలి యూనియన్ నాయకులు మోటే శ్రీశైలం,చామకూరి యాకూబ్, సీపీఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, సీనియర్ నాయకులు పుప్పాల ఐలయ్య, భూమల్ల అయిలయ్య, తిప్పరమైన సిద్ధులు,దయా నగేష్, చామ కూర తిరుమలేశ్ తదితరులు పాల్గొ న్నారు.

## భువనగిరి 'రాజ్యాధికార సమరభేరి'కి ఆహ్వానాల జోరు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ,(ప్రజాస్ఫూర్తి): జూలై 5న భువనగిరిలో జరగనున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ 'రాజ్యాధికార సమరభేరి' సభను విజయవంతం చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో ఆదివారం భూపాలపల్లిలో పలు సంఘాల నాయకులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, కార్యదర్శి బీమనాదుని సత్యనారాయణ, అంబేద్కర్ హమాలీ సంఘం కార్మికులు, ది కాకతీయ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్లు, క్లీనర్ల సంఘం సభ్యులు, బీసీ నాయకుడు గుమ్మడి ప్రదీప్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్‌తో పాటు వివిధ కుల సంఘాల ప్రతినిధులను కలిసి సభకు హాజరుకావాలని ఆహ్వానించారు.ఈ సందర్భంగా పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక, రాజకీయ మార్పు కోసం తీన్మార్ మల్లన్న నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు. భువనగిరి సభ రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, వివిధ కుల సంఘాల నాయకులు, యువత, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గండు కరుణాకర్, మోటపోతుల సమ్మయ్య, రవీందర్, వనం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

* జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రతి ఐదేళ్ల లోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ కింద పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా 0 నుంచి 5 సంవత్సరాల లోపు చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు.ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలియో రహిత సమాజ నిర్మాణంలో పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమైందన్నారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచో గణేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ ఇతర సంబంధిత వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాకారం

* నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం
* దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: నాడు.. నేడు.. నిరుపేదల సొంతింటి కల.. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాకారం అయిందని దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో బొమ్మ పారిజాతరాములు దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ పథకంలో భాగంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో బొమ్మ పారిజాతరాములు దంపతులు ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకున్నారన్నారు. సొంత ఇంటి కల నిజం చేసిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటంతో గృహప్రవేశం చేసి, సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గ్రామంలోని ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ అమరావతి, నాయకులు బొంగు సాయికుమార్, బొమ్మ సాలయ్య, బొమ్మ రాములు, బొమ్మ మహేష్, బొమ్మ బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మొహర్రంలో విషప్రయోగం కుట్ర మహిళకు వచ్చిన అనుమానంతోనే భగ్నం



మొహర్రం సందర్భంగా ముంబయిలో దాదాపు 15,000 మందికి ఎలుకల మందు పెట్టాలన్న కుట్ర.. ఓ సాధారణ మహిళకు వచ్చిన అనుమానంతో భగ్నమైంది. ఇప్పటికే కుట్రదారుడు ఫయాజ్ ప్రేమ్‌జీని పోలీసులు అదుపులోకి తీసుకొని ఎలుకల మందు (జింక్ ఫాస్ఫేట్) నింపిన 15,000 క్యాప్సూల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.

**చాక్లెట్లు అంటూ జనాల్లోకి విసిరి..**

నిందితుడు ఫయాజ్ ఈ విషపూరిత క్యాప్సూల్స్‌తో మహిళలనే ఎక్కువగా టార్గెట్ చేసుకోవాలని భావించాడు. తొలుత నొప్పి నివారణ మందులు, ఇమ్యూనిటీ బూస్టర్లంటూ కొందరికి పంచాడు. ఆ తర్వాత 'చాక్లెట్లు' అని చెప్పి జనాలపైకి విసిరాడు. రేయ్ రోడ్ రహ్మతాబాద్ శ్మశానం వద్ద అతడు ఉచితంగా క్యాప్సూల్స్ పంచడంపై ఓ మహిళకు అనుమానం వచ్చింది. దానిని తెరిచి చూడగా అసాధారణ పౌడర్ వంటిది ఉండటంతో బైకుల్లా పోలీసులకు సమాచారం ఇచ్చింది. తక్షణమే రంగంలోకి దిగిన పోలీసులు ఫయాజ్‌ను అరెస్టు చేసి.. క్యాప్సూల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే 11 మంది వాటిని తిని అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. తాను 15,000 మందిని చంపాలనుకున్నట్లు ఫయాజ్ పోలీసులకు వెల్లడించినట్లు తెలుస్తోంది. జింక్ ఫాస్ఫేట్‌ను మనిషి తిన్నప్పుడు అది శరీరంలోని ఆమ్లాలతో చర్య జరిపి.. ఫాస్ఫేట్ గ్యాస్ విడుదల చేస్తుంది. ఇది గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మెదడును తీవ్రంగా దెబ్బతీస్తుంది. ఈ విషానికి యాంటీ డోట్ కూడా లేదని నిపుణులు చెబుతున్నారు. నిందితుడు దాదాపు 50 కిలోల జింక్ ఫాస్ఫేట్, 30 ఖాళీ క్యాప్సూల్స్‌ను కొనుగోలు చేసినట్లు తేలింది. అతడే ఓ గెస్ట్‌హౌస్‌లో వీటిని నింపినట్లు భావిస్తున్నారు. నిందితుడు ఫయాజ్ ఉన్నత విద్యావంతుడు. బీబీఏ చేసి కొన్నాళ్లు తన తండ్రి ఫ్యాక్టరీలో పనిచేశాడు. ఆ తర్వాత విదేశాలకు వెళ్లాడు. ఇరాన్, ఇరాక్‌లో ఉన్నాడు. ప్రస్తుతం అతడి కుటుంబం ఇరాన్‌లో ఉంటున్నట్లు సమాచారం.

సినిమా

# ప్రభాస్ ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్!



ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రభాస్ మూవీ ఫౌజీ రిలీజ్ డేట్ కన్ఫామ్ అయినట్లు సమాచారం. హిస్టారికల్ యాక్షన్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈ మూవీ డిసెంబర్ 3న విడుదలకానుందట. త్వరలోనే ఫౌజీ రిలీజ్ డేట్‌ను మేకర్స్ అఫీషియల్‌గా వెల్లడించబోతున్నారట. 1945 బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ సినిమాలో ప్రభాస్ బ్రిటీషర్ల వద్ద పనిచేసే సైనికుడిగా కనిపించనున్నారట. పురాణాల్లోని అర్జునుడు, కర్ణుడు పాత్రల ఆధారంగా రెబెల్ స్టార్ క్యారెక్టర్‌ను డిజైన్ చేశారట. మిథున్ చక్రవర్తితో పాటు జయప్రద, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. ఇమాన్వీ ఇస్మాయిల్ హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ తుది దశకు చేరుకున్నట్లు సమాచారం. కొంత టాకీ పార్ట్ మాత్రమే బ్యాలెన్స్‌గా ఉందట.

# బుట్టబొమ్మకు జాక్‌పాట్



బుట్టబొమ్మ పూజా హెగ్డే తెలుగులో మరో జాక్‌పాట్ కొట్టేసింది. ఐదేళ్ల తర్వాత టాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇవ్వబోతుంది. పవన్ కళ్యాణ్‌తో సినిమా చేసే ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. పవన్ కళ్యాణ్, డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్‌లో రాబోతున్న ఓజీ 2లో హీరోయిన్‌గా ఆమె పేరు వినిపిస్తోంది. ఉస్తాద్ భగత్‌సింగ్‌లో చాన్స్ మిస్ చేసుకున్న ఈ బ్యూటీ ఇప్పుడు జాక్‌పాట్ కొట్టిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. అక్టోబర్ లేదా నవంబర్ నుంచి ఈ పాన్ ఇండియన్ మూవీ సెట్స్‌పైకి రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. పూజా హీరోయిన్‌గా నటించిన జననాయగన్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.



# టాలీవుడ్‌కు మరో కొత్త హీరోయిన్

బుల్లితెర మెగాస్టార్ ప్రభాకర్ కూతురు దివిజ హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతుంది. ఆమె కథానాయికగా నటించిన వెంకట్రామయ్యగారి తాలూకాతో పాటు హే చికితా సినిమాలు వారం గ్యాప్‌లో థియేటర్లలోకి రాబోతున్నాయి. వెంకట్రామయ్యగారి తాలూకా మూవీలో దినేష్ కుమార్, దివిజ జంటగా నటిస్తున్నారు. ఇందులో పల్లెటూరి అమ్మాయిగా దివిజ కనిపించబోతుంది. మానవ సంబంధాలు ఆర్థిక సంబంధాలుగా ఎలా మారుతున్నాయనే మెసేజ్‌ను చూపించబోతున్నారు. ఇందులో మురళీధర్‌గౌడ్, సుధ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. చాలా రోజుల క్రితమే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ అనివార్య కారణాల వల్ల రిలీజ్ డిలే అయ్యింది. ఈ మూవీ జూలై 18న రిలీజ్ కాబోతుంది. సతీష్ ఆవాల దర్శకత్వం వహిస్తున్నారు. దివిజ హీరోయిన్‌గా నటిస్తోన్న రొమాంటిక్ కామెడీ మూవీ హే చికితా సైతం జూలై 24న థియేటర్లలో సందడి చేయబోతుంది. అభినవ్ మణికంఠ హీరోగా నటిస్తోన్న ఈ సినిమాకు ధన్‌రాజ్ లెక్కల దర్శకత్వం వహిస్తున్నారు.

# నిర్మాతతో సీక్రెట్ ఎంగేజ్ మెంట్

కన్నడ బ్యూటీ షర్మిలా మాండ్రే పెళ్లిపీటలు ఎక్కబోతుంది. తమిళ నిర్మాత సుధాన్ సుందరంతో ఏడడుగులు వేయబోతుంది. సుధాన్ సుందరం, షర్మిలా మాండ్రే ఎంగేజ్‌మెంట్ సీక్రెట్‌గా జరిగింది. నిశ్చితార్థ వేడుక తాలూకు ఫొటోలను ఆదివారం ఇన్‌స్టా ద్వారా అభిమానులతో పంచుకుంది షర్మిల. కన్నడంలో హీరోయిన్‌గా యాభైకిపైగా సినిమాలు చేసిన ఈ బ్యూటీ తెలుగులో కెవ్వు కేక సినిమాలో అల్లరి నరేష్‌కు జోడీగా నటించింది.





# యంగ్ హీరోతో ఆషికా రొమాన్స్

మెగాస్టార్ చిరంజీవి విశ్వంభరలో హీరోయిన్‌గా నటిస్తోంది కన్నడ బ్యూటీ ఆషికా రంగనాథ్. ఈ సినిమా రిలీజ్ కాకముందే తెలుగులో మరో క్రేజీ ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం. తిరువీర్ హీరోగా తెలుగులో ఓ రొమాంటిక్ కామెడీ మూవీ రాబోతుంది. ఈ సినిమా ద్వారా రైటర్ కృష్ణ చేపూరి మెగాఫోన్ పట్టబోతున్నారు. ఇందులో తిరువీర్ సరసన ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించబోతున్నదట. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో రూరల్ బ్యాక్‌డ్రాప్ లవ్‌స్టోరీగా ఈ మూవీ తెరకెక్కనున్నట్లు సమాచారం. ఈ మూవీలో టాలీవుడ్ నిర్మాత ఎస్‌కేఎన్ ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం విశ్వంభరతో పాటు తమిళంలో కార్తీ సర్దార్ 2లో ఆషికా హీరోయిన్‌గా కనిపించబోతున్నది. ఈ రెండు సినిమాలు ఈ ఏడాదే థియేటర్లలోకి రానున్నాయి.



# పెళ్లి ఫొటోలు.. ఫాలోవర్‌కు ఖుష్బూ కౌంటర్

తన కూతురు అవంతిక పెళ్లి ఫొటోలు పంచుకోవడంపై సీనియర్ నటి ఖుష్బూపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దర్శకుడు భాగ్యరాజ్ మృతితో తమిళ సినీ పరిశ్రమ విషాదంలో ఉన్న టైమ్‌లో ఫొటోలు పోస్ట్ చేయడం ఏంటని నెటిజన్లు ఫైర్ అవుతుండగా వారికి ఖుష్బూ కౌంటర్ ఇచ్చింది. "నా కూతురు పెళ్లి జరిగి 48 గంటలు కూడా కాలేదు. ఆ ఆనందాన్ని మాకు దూరం చేయద్దు. నా పోస్టులు ఇబ్బందిగా అనిపిస్తే ఫాలో కావడం మానేయ్. నా సంతోషాన్ని కాదనే హక్కు మీకు లేదు. భాగ్యరాజ్ ఫ్యామిలీ గురించి మీకంటే నాకే ఎక్కువ తెలుసు అంటూ ఖుష్బూ రిప్లై ఇచ్చింది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.